ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్ కార్యకలాపాలు

**ANDHRA PRADESH**

**LEGISLATIVE COUNCIL DEBATES**

అధికార నివేదిక

# OFFICIAL REPORT

సోమవారం, మార్చి 14, 2016,
ఇరవై ఆరవ సమావేశం, సంపుటం– I, నంబరు–4,
మన్మథ నామ సం. ఫాల్గుణ శు.6

**MONDAY, THE 14TH DAY OF MARCH, 2016,**

**TWENTY SIXTH SESSION, VOLUME - I , NO.4**

**24TH PHALGUN 1937 S.E.**

*****


శాసన పరిషత్తు సచివాలయము,
పబ్లిక్ గార్డెన్స్,
హైదరాబాద్ – 500 004.

**LEGISLATURE SECRETARIAT,**

**PUBLIC GARDENS,**

**HYDERABAD - 500 004.**

## ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| **ఛైర్మన్** | : | డా. ఎ. చక్రపాణి |
| **డెప్యూటీ ఛైర్మన్** | : | శ్రీ వెంకట సతీష్ కుమార్ రెడ్డి సింగారెడ్డి |
| **ఉపాధ్యక్షుల పేర్ల పట్టిక** | : | శ్రీమతి పమిడి శమంతకమణి |
| | | శ్రీ వాకాటి నారాయణ రెడ్డి |
| | | శ్రీ బొడ్డు నాగేశ్వర రావు |
| | | శ్రీ మెట్టు గోవింద రెడ్డి |
| **కార్యదర్శి (ఇన్‌ఛార్జ్)** | : | శ్రీ కె. సత్యనారాయణరావు |
| **ఉప కార్యదర్శులు** | : | శ్రీ పి. బాలకృష్ణమాచార్యులు |
| | | శ్రీ ఎమ్. విజయరాజు |
| **సహాయ కార్యదర్శులు** | : | శ్రీ పి.వి. సుబ్బారెడ్డి |
| | | శ్రీ కె. రాజ్‌కుమార్ |
| | | శ్రీమతి ఆర్. వనితారాణి |
| | | శ్రీ పి. నరసింహ |
| | | శ్రీ బి. కమలాకర్ |
| | | డా. వై. కామేశ్వరి |
| | | శ్రీ ఇ. సంజీవరావు |
| | | శ్రీ కె. వెంకటేశ్వరరావు |
| | | శ్రీ డి. జగన్‌మోహన్‌రావు |
| | | శ్రీ బి. ప్రభాకర్‌రావు |
| **చీఫ్ రిపోర్టర్** | : | శ్రీ ఆర్. శ్రీనివాసరావు |

* * * * *

## ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు కార్యకలాపములు

## సోమవారం, మార్చి 14, 2016.

# అధికార నివేదిక

---

## విషయ సూచిక

---


(1) సభా కార్యక్రమం – ప్రకటన

(2) ప్రశ్నోత్తరాలు

(3) వాయిదా తీర్మానాలు

(4) ప్రత్యేక ప్రస్తావన

(5) సంతాప ప్రతిపాదన : ఆంధ్రప్రదేశ్ శాసనపరిత్తు మాజీ సభ్యులు డా. ఎం.వి. రావు మృతి పట్ల సంతాప ప్రతిపాదన

(6) సభా సమక్షంలో ఉంచబడిన పత్రాలు :

అ)2014-15 సంవత్సరానికి, ఆంధ్రప్రదేశ్ గ్యాసు మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ (ప్రై) లిమిటెడ్, 6వ వార్షిక నివేదిక (2013, కంపెనీల చట్టంలోని సెక్షన్ 394(2)) ప్రతి సమర్పణ.

ఆ)2008-09 నుండి 2013-14 వరకు మరియు 2014-15 (01.04.2014 నుండి 01.06.2014 వరకు) సంవత్సరాలకు ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్డు కులాల సహకార ఆర్థిక సంస్థ లిమిటెడ్, వార్షిక లెక్కల ప్రతుల (జాప్యానికి గల కారణాలతో సహా, ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్డు కులాల సహకార సంస్థ లిమిటెడ్ ఉప నిబంధనావళి నెం.39 (ఎఫ్)) సమర్పణ.

(7) 2016-17 సంవత్సరానికి వార్షిక ఆదాయ-వ్యయ పట్టిక (బడ్జెట్) పై సాధారణ చర్చ


----

# ANDHRA PRADESH LEGISLATIVE COUNCIL
# MONDAY, THE 14$^{TH}$ MARCH, 2016

(THE HOUSE ASSEMBLED AT 10.00 A.M., THE HON'BLE CHAIRMAN IS IN THE CHAIR)

* * *

## 1.సభా కార్యక్రమం – ప్రకటన :

ANNOUNCEMENT

MR. CHAIRMAN:

The Hon'ble Members of Andhra Pradesh Legislative Council are informed that the Andhra Pradesh Branch of Commonwealth Parliamentary Association is organizing a programme "An Inclusive Commonwealth" on the "Commonwealth Day" at 11-15 A.M. on Monday, the 14$^{th}$ March, 2016 in the Members Lounge of Assembly Building, Hyderabad.

All the Members are requested to participate in the Commonwealth Day Programme.

Now, I will take up Question Hour.

## 2.ప్రశ్నోత్తరాలు :

### గిరిజనాభివృద్ధికి ఖర్చు చేసిన నిధులు

ప్రశ్న నెం. 9011 (31)

శ్రీమతి టి. రత్నాబాయి, ఎం.ఎల్.సి.(నామినేటెడ్)

గౌరవనీయులైన సాంఘిక సంక్షేమం మరియు సాధికారత శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా?

అ) గత రెండు సంవత్సరాలలో గిరిజనాభివృద్ధి కోసం జిల్లా వారీగా ఖర్చు చేసిన మొత్తానికి సంబంధించిన వివరాలు ఏమిటి?

ఆ) గిరిజనుల విద్య, ఆరోగ్యం మరియు పునరావాసంపై ఖర్చు చేసిన మొత్తం వివరాలేమిటి?

గౌరవనీయులైన సాంఘిక సంక్షేమం మరియు సాధికారత శాఖ మంత్రి గారు (శ్రీ రావెల కిశోర్ బాబు) :

అ) గత రెండు సంవత్సరాలలో గిరిజనాభివృద్ధి కోసం జిల్లా వారీగా ఖర్చు చేసిన మొత్తం వివరాలను సభా సమక్షంలో ఉంచడమైనది.

ఆ) గిరిజనుల విద్య, ఆరోగ్యం మరియు పునరావాసంపై ఖర్చు చేసిన మొత్తం వివరాలను సభా సమక్షంలో ఉంచడమైనది.

## ప్రశ్న నెం.9011లోని (ఎ) ఖండానికి సమాధానం

## 2013-14 , 2014-15 సంవత్సరాల కోసం గిరిజనాభివృద్ధిపై

## జిల్లా వారీగా ఖర్చు చేసిన వివరాలను తెలిపే పట్టిక

(రూ. లక్షలలో)

| వరుస సంఖ్య | జిల్లా | 2013-14 | | | | 2014-15 | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| | | ప్రణాళికేతరం | ప్రణాళిక | సిఎస్ఎస్ | మొత్తం | ప్రణాళికేతరం | ప్రణాళిక | సిఎస్ఎస్ | మొత్తం |
| | | | | | | | | | |
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 |
| 1 | విశాఖపట్టణం | 6563.17 | 8209.27 | 0.00 | **14772.44** | 9526.50 | 9607.92 | 1659.13 | **20793.55** |
| 2 | తూర్పు గోదావరి | 2482.28 | 3398.95 | 0.00 | **5881.23** | 3796.56 | 4356.71 | 507.10 | **8660.37** |
| 3 | విజయనగరం | 1836.07 | 3183.44 | 0.00 | **5019.51** | 2783.41 | 4079.73 | 265.19 | **7128.33** |
| 4 | శ్రీకాకుళం | 2300.86 | 2508.65 | 0.00 | **4809.51** | 3274.30 | 2999.94 | 325.07 | **6599.31** |
| 5 | పశ్చిమ గోదావరి | 1949.72 | 1832.57 | 0.00 | **3782.29** | 2731.20 | 2278.50 | 334.09 | **5343.79** |
| 6 | గుంటూరు | 512.52 | 1241.73 | 0.00 | **1754.25** | 1431.18 | 1404.20 | 682.22 | **3517.60** |
| 7 | ప్రకాశం | 928.45 | 1215.03 | 0.00 | **2143.48** | 1653.05 | 1526.93 | 154.34 | **3334.32** |
| 8 | కర్నూలు | 740.26 | 1925.66 | 0.00 | **2665.92** | 1253.97 | 1219.16 | 222.31 | **2695.44** |
| 9 | చిత్తూరు | 419.52 | 833.87 | 0.00 | **1253.39** | 1118.21 | 588.57 | 316.20 | **2022.98** |
| 10 | నెల్లూరు | 298.16 | 1200.50 | 0.00 | **1498.66** | 634.43 | 1136.36 | 232.76 | **2003.55** |
| 11 | కృష్ణా | 148.18 | 335.75 | 0.00 | **483.93** | 882.13 | 435.58 | 532.40 | **1850.11** |
| 12 | అనంతపురము | 267.83 | 583.01 | 0.00 | **850.84** | 855.69 | 634.24 | 302.85 | **1792.78** |
| 13 | కడప | 110.84 | 316.90 | 0.00 | **427.74** | 485.65 | 296.02 | 260.94 | **1042.61** |
| | | **18557.86** | **26785.33** | **0.00** | **45343.19** | **30426.28** | **30563.86** | **5794.60** | **66784.74** |

**రావెల కిషోర్ బాబు**

సాంఘిక సంక్షేమం & సాధికారత మరియు గిరిజన సంక్షేమం & సాధికారత శాఖ మంత్రి.

## ప్రశ్న 9011 లోని (బి) ఖండానికి సమాధానం

## గిరిజనుల విద్య, ఆరోగ్యం, పునరావాసంపై ఖర్చు చేసిన మొత్తం

## వివరాలు తెలిపే పట్టిక

(రూ. లక్షలలో)

| రుస సంఖ్య | పథకం పేరు | 2013-14 | | | | 2014-15 | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| | | ప్రణాళిక | ప్రణాళికేతరం | సిఎస్ఎస్ పిఎస్ | మొత్తం | ప్రణాళిక | ప్రణాళికేతరం | సిఎస్ఎస్ పిఎస్ | మొత్తం |
| | **విద్య** | | | | | | | | |
| 1 | విద్యా సంస్థలు | 8055.97 | 16934.47 | 0.00 | 24990.44 | 6920.86 | 20740.85 | 0 | 27661.71 |
| 2 | ట్యూషన్ ఫీజులు | 1599.57 | 0.00 | 1450.69 | 3050.26 | 711.81 | 3643.11 | 4247.69 | 8602.61 |
| 3 | పోస్ట్ మెట్రిక్ స్కాలర్ షిప్ లు | 930.31 | 0.00 | 2172.03 | 3102.34 | 811.34 | 3349.09 | 310.59 | 4471.02 |
| 4 | ప్రీ మెట్రిక్ స్కాలర్ షిప్ లు | 656.91 | 0.00 | | 656.91 | 48.43 | 668.16 | 486.32 | 1202.91 |
| | మొత్తం | **11242.76** | **16934.47** | **3622.72** | **31799.95** | **8492.44** | **28401.21** | **5044.60** | **41938.25** |
| | **ఆరోగ్యం** | | | | | | | | |
| 1 | ఆసుపత్రులు, డిస్పెన్సరీలు* | 0.00 | 0.84 | 0.00 | 0.84 | 0.00 | 0.00 | 0.00 | 0.00 |
| 2 | ప్రజా ఆరోగ్యం | 0.00 | 31.29 | 0.00 | 31.29 | 0.00 | 41.38 | 0.00 | 41.38 |
| | మొత్తం | **0.00** | **32.13** | **0.00** | **32.13** | **0.00** | **41.38** | **0** | **41.38** |

* 2014-15 నుండి ఆసుపత్రులు, డిస్పెన్సరీల పద్దును "ప్రజా ఆరోగ్యం" పద్దులో విలీనం చేయడమయింది.

| గడచిన 3 సంవత్సరాల కోసం (2013-14 నుంచి 2015-16) షెడ్యుల్డు తెగల ప్రాజెక్టు ప్రభావిత కుటుంబాలు / ప్రాజెక్టు నిర్వాసిత కుటుంబాలకు చెల్లించిన సహాయ, పునరావాస ప్రయోజనాలు | | | | |
|---|---|---|---|---|
| వరుస సంఖ్య | జిల్లా పేరు (వర్తింపు అయిన ప్రాజెక్టులు) | గిరిజన తెగలు | | |
| | | ప్రాజెక్టు ప్రభావిత, నిర్వాసిత కుటుంబాల సంఖ్య | వ్యక్తుల సంఖ్య | చెల్లించిన ఆర్ & ఆర్ ప్రయోజనాలు |
| 1 | 2 | 3 | 4 | 5 |
| 1 | శ్రీకాకుళం (బి.ఆర్.ఆర్.వంశధార) | 608 | 1874 | 329.53 |
| 2 | విశాఖపట్టణం (శ్రీ టి.విశ్వనాధం పెద్దేరు) | 22 | 56 | 18.78 |
| 3 | తూర్పు గోదావరి (పోలవరం సాగునీటి ప్రాజెక్టు) | 44 | 136 | 90.11 |
| 4 | పశ్చిమ గోదావరి (పోలవరం సాగునీటి ప్రాజెక్టు) | 810 | 3240 | 1349.2 |
| 5 | గుంటూరు (పులిచింతల) | 1859 | 5209 | 5378 |
| 6 | కడప (జిఎన్ఎస్ఎస్-1వ దశ) | 124 | 338 | 49.4 |
| 7 | అనంతపురము (పిఎబిఆర్-2వ దశ) | 0 | 0 | 0 |
| 8 | చిత్తూరు (చిన్నేరు ప్రాజెక్టు) | 27 | 83 | 24.15 |
| | **మొత్తం** | **3494** | **10936** | **7239.1** |

**రావెల కిషోర్ బాబు**

**సాంఘిక సంక్షేమం & సాధికారత మరియు గిరిజన సంక్షేమం & సాధికారత శాఖ మంత్రి.**

శ్రీమతి టి. రత్నాబాయి : అధ్యక్షా, టిఎస్‌పి నిధులను పబ్లిసిటీ కింద ఎంత ఖర్చు పెట్టారు, క్షేత్ర స్థాయి అధికారులు అడ్వాన్స్ క్రింద ఎంత మొత్తం డ్రా చేశారనే వివరాలను తెలియచేయవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీమతి పమిడి శమంతకమణి(శాసనసభా నియోజక వర్గం) : అధ్యక్షా, తాండాలను గ్రామ పంచాయతీలుగా మార్చే ఆలోచన ప్రభుత్వానికి ఉందా అని తమ ద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీమతి గుమ్మిడి సంధ్యారాణి (శాసనసభా నియోజక వర్గం): అధ్యక్షా, గిరిజనుల కోసం విద్య, ఆరోగ్యమనే రెండు విషయాలు ఈ ప్రశ్నలోనే వచ్చాయి. విద్యావిషయమై ప్రతి సంవత్సరం విద్యార్థుల డ్రాపవుట్స్ పెరుగుతున్నాయి. ముఖ్యంగా హాస్టల్స్‌లో డ్రాపవుట్స్ సంఖ్య పెరుగుతున్నది. దానిని నివారించేందుకు ఏమైనా చర్యలు తీసుకుంటున్నారా? అలాగే ఆరోగ్యం విషయమై ఎక్కడెక్కడ గిరిజన గ్రామాలున్నాయో వాటికి సంబంధించి మండలానికి ఒకటి, రెండు మాత్రమే ఆసుపత్రులు ఉంటున్నాయి. ముఖ్యంగా గిరిజన మండలాల్లో ఒక ఆసుపత్రితోనే సరిపెడుతున్నారు. న్యుమోనియా, మలేరియా వంటి జబ్బులు వచ్చినప్పుడు, పిల్లలకు రక్తహీనత వంటి వ్యాధులు ఎక్కువగా రావడం వల్ల చాలా ఇబ్బంది పడుతున్నారు. దీనికి ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారో తెలియచేయవలసిందిగా మీ ద్వారా మంత్రిగారిని కోరుకుంటున్నాను.

శ్రీ రావెల కిషోర్ బాబు : అధ్యక్షా, గౌరవ సభ్యురాలు శ్రీమతి టి. రత్నాబాయి గారు పబ్లిసిటీ గురించి అడిగారు. వాస్తవానికి పబ్లిసిటీ అనే పదం వాడడం కంటే చైతన్యం అంటే బాగుంటుంది. ఎందుకంటే మా ప్రభుత్వం వచ్చిన తరువాత నూతన పథకాలను అమలు చేయడం మొదలుపెట్టాము. ఈ పథకాలను ప్రజలలోకి విస్తృతంగా ప్రచారం చేయకపోతే వాటిని అమలు చేయడం కూడా కష్టతరమవుతుంది. ఉదాహరణకు "అంబేద్కర్ ఓవర్‌సీస్ విద్యానిధి పథకం" తీసుకువచ్చాము. గిరిజన యువతీయువకులు విదేశాలలో ఉన్నత విద్యనభ్యసించేందుకు భారతదేశంలోనే మొట్టమొదటగా మా ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు ఈ పథకాన్ని తీసుకువచ్చారు. ఆ పథకానికి విస్తృ తంగా ప్రచారం జరగాలనేది ప్రభుత్వం యొక్క ఆకాంక్ష. ఎందుకంటే, ప్రతి పథకం యొక్క వివరాలను, ప్రతి పథకం యొక్క లక్ష్యాలను దానివల్ల జరిగే మేలును విస్తృతంగా ప్రచారం చేయకపోతే, ప్రజలలో చైతన్యం కల్పించకపోతే ఆ పథకం అమలు కావడం కష్టతరం. ఈ విధంగా అనేక పథకాలను తీసుకువచ్చాము. వాటి పబ్లిసిటీ కోసం మేము ఐ అండ్ పిఆర్ శాఖకు ఫండ్స్‌ను అలాట్ చేస్తాము. చైతన్యం తీసుకురావడానికి గాను రూ. 5 కోట్ల బడ్జెట్‌ను అలాట్ చేయడం జరిగింది. బిల్స్ వంటివి కూడా కంటిన్యుయస్ ప్రాసెస్‌లో ఉన్నాయి. బిల్స్ ప్రాసెస్ అవుతున్నకొద్దీ పేమెంట్స్ జరుగుతాయి. వాటిని ఐ అండ్ పి ఆర్ శాఖ నుండి మేము తీసుకుంటాము.

అధ్యక్షా, తాండాలను గ్రామ పంచాయతీలుగా పరిగణించాలనే అంశం కేంద్రప్రభుత్వ పరిధిలోకి వస్తుంది. రాష్ట్రప్రభుత్వం నుండి సుమారు 500 తాండాలను గ్రామ పంచాయతీలుగా గుర్తించాలని కేంద్రానికి సిఫారసు చేయడం జరిగింది. అది కేంద్రప్రభుత్వ పరిశీలనలో ఉన్నది. గౌరవ సభ్యులు గిరిజన విద్యార్థుల డ్రాపవుట్స్ గురించి మాట్లాడారు. గిరిజనులలో అక్షరాస్యత తక్కువగా ఉన్న మాట వాస్తవం అధ్యక్షా. గ్యాప్ అనాలసిస్‌ను తయారుచేస్తున్నాము. భారతదేశంలో ఎంత అక్షరాస్యత ఉంది, మన రాష్ట్రంలో ఎంత అక్షరాస్యత ఉంది, అలాగే గిరిజనులలో ఎంత అక్షరాస్యత ఉన్నది, గిరిజన మహిళలలో ఎంత అక్షరాస్యత ఉన్నదనే వివరాలతో గ్యాప్ అనాలసిస్ తయారు చేస్తూ, ఆ గ్యాప్‌ను తగ్గించడానికి యాక్షన్ ప్లాన్ తయారుచేస్తూ ముందుకు వెళుతున్నాము.

10.10 AM

దీనిలో కీలకమైనటువంటి అంశం, గత క్యాబినెట్ సమావేశంలో 50 గిరిజన హాస్టళ్లను రెసిడెన్షియల్ పాఠశాలలుగా మార్చడానికి క్యాబినెట్ నిర్ణయం తీసుకోవడం జరిగింది. రెసిడెన్షియల్ పాఠశాలల విధానం ద్వారా ఇంగ్లీషులో గానీ, సాంకేతిక పరిజ్ఞానంలో గానీ, ఒకేషనల్ కోర్సులకు సంబంధించి గానీ పెద్దఎత్తున చర్యలు తీసుకుంటున్నాము. రక్తహీనతకు సంబంధించి పిల్లలకు మెడికల్ టెస్ట్‌లను కంటిన్యూగా నిర్వహించడం జరుగుతోంది. భవిష్యత్తులో కూడా వారికి మెడికల్ టెస్ట్‌లను నిర్వహిస్తూ, వారిలో రక్తహీనతను తగ్గించడానికి తగిన చర్యలు తీసుకుంటాము. అన్ని రకాల చర్యలను తీసుకుని గిరిజనుల సమగ్రాభివృద్ధికి, సంక్షేమానికి పాటుపడతామని తమరిద్వారా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ గాదె శ్రీనివాసులునాయుడు(ఉపాధ్యాయ నియోజక వర్గం – శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం): అధ్యక్షా, విశాఖపట్నం జిల్లా పెదబయలు మండలం మారుమూల గిరిజన ప్రాంతమైన కురజంగి నుంచి రూడకోటకు రోడ్డుసౌకర్యం లేక చాలామంది గిరిజనులు అనారోగ్యంతో ఉన్నప్పుడు

ఆసుపత్రికి సరైన సమయంలో వెళ్లలేక మార్గమధ్యలోనే చనిపోవడం జరుగుతోంది. ఆ రహదారిని నిర్మించి గిరిజనుల ప్రాణాలను కాపాడవలసిందిగా తమరిద్వారా నేను మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యం(ఉపాధ్యాయ నియోజక వర్గం-ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు): అధ్యక్షా, గత సంవత్సరం ఎన్ని హాస్టళ్లను గురుకుల పాఠశాలలుగా కన్‌వర్ట్ చేయడం జరిగింది? హాస్టళ్లలో ఉన్నప్పుడు ఎంతమంది పిల్లలు ఉన్నారు? వారిలో ఇప్పుడు గురుకుల పాఠశాలల్లో ఎంతమంది ఉన్నారు? వచ్చే విద్యాసంవత్సరం కూడా ఎన్ని హాస్టళ్లను గురుకుల పాఠశాలలుగా కన్‌వర్ట్ చేయబోతున్నారు? వాటిలో ఎంతమంది పిల్లలు ఉంటారు? ఆ గురుకుల పాఠశాలల్లో ఎంతమంది ఇదివరకే చేరియున్నారు? ఆ గణాంకాలు ఇప్పుడు మంత్రిగారి వద్ద లేకపోయినా తరువాత అయినా ఇవ్వవలసిందిగా నేను తమరిద్వారా వారిని కోరుతున్నాను. మేము చాలా భయపడుతున్నాము. హాస్టళ్లలో ఉండే పిల్లలు గురుకుల పాఠశాలలకు రారు. ఎందుకంటే, హాస్టళ్లలో 8వ తరగతి తెలుగుమీడియంలో చదివే పిల్లవాడు గురుకుల పాఠశాలలో ఇంగ్లీషు మీడియంలో ఎలా చదవగలడు? హాస్టళ్లలో ఆ చుట్టుప్రక్కల ఉండే వారు చేరతారు. ఎంత దూరమైనా సరే మంచి విద్య కావాలనుకునేవారు గురుకుల పాఠశాలలకు వెళతారు. ఈ రెండింటినీ కలుపుతారెందుకు? దీనివల్ల చాలా నష్టం కలుగుతుంది. మంత్రిగారు చెప్పేది వినడానికి చాలా బాగుంటుంది. కానీ, ప్రాక్టికల్‌గా మాత్రం చాలా నష్టం వస్తుంది. నేను అడిగిన గణాంకాలను ఇవ్వవలసిందిగా నేను తమరిద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీమతి టి. రత్నాబాయి: అధ్యక్షా, క్షేత్రస్థాయి అధికారులు అడ్వాన్సుల రూపంలో తీసుకున్న మొత్తం ఎంత అనేది తెలియజేయవలసిందిగా నేను తమరిద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

డా.ఎం.గేయానంద్(పట్టభద్రుల నియోజకవర్గం - కడప, అనంతపురం, కర్నూలు): అధ్యక్ష, శ్రీశైలంలో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని నిర్మించడం కోసం ఒక ప్రతిపాదన ఉన్నది, చేస్తామని కూడా ఇంతకుముందు చెప్పారు. అది ఏ స్టేజ్‌లో ఉన్నది, దానిని ఎప్పటిలోగా పూర్తిచేస్తారో తెలియజేయవలసిందిగా నేను తమరిద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ యండపల్లి శ్రీనివాసులురెడ్డి( పట్టభద్రుల నియోజక వర్గం - ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు): అధ్యక్షా, తిరుపతికి సమీపంలో ఉన్న కరకంబాడిలో ఒక ఉన్నతపాఠశాల ఉన్నది. ఆ ఉన్నతపాఠశాలలో 97 మంది గిరిజన విద్యార్థులు చదువుతున్నారు. ఆ ఉన్నతపాఠశాల సమీపంలో ఎస్సీ హాస్టల్ గానీ, బి.సి. హాస్టల్ గానీ, ఎస్టీ హాస్టల్ గానీ లేదు. గతంలో కూడా ఈ విషయాన్ని మంత్రిగారి దృష్టికి తీసుకువచ్చాము. ఖచ్చితంగా అక్కడ హాస్టల్‌ను మంజూరుచేస్తామని చెప్పారు. కరకంబాడి ఉన్నతపాఠశాలలో ఒక గిరిజన సంక్షేమ హాస్టల్‌ను ఏర్పాటుచేయవలసిందిగా నేను తమరిద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ రావెల కిషోర్ బాబు: అధ్యక్షా, హాస్టళ్లను అన్నింటినీ కూడా రెసిడెన్షియల్ పాఠశాలలుగా మార్చడం అనేది ఒక చారిత్రాత్మకమైన నిర్ణయం. ఎందుకంటే, హాస్టల్ విద్యావిధానం, రెసిడెన్షియల్ పాఠశాల విద్యావిధానం రెండింటికీ మధ్య చాలా వ్యత్యాసముంది. హాస్టళ్లలో చదువుకునే విద్యార్థులు దగ్గరున్న ప్రభుత్వ పాఠశాలలకు వెళుతూ, వారియొక్క విద్యాప్రమాణాలను రెసిడెన్షియల్ పాఠశాల విద్యాప్రమాణాలతో పోల్చుకుంటే చాలా తక్కువగా ఉండడం వల్ల గౌరవ ముఖ్యమంత్రిగారు ఒక

చారిత్రాత్మకమైన నిర్ణయాన్ని తీసుకున్నారు. మన పిల్లలకు అత్యున్నతమైనటువంటి ప్రమాణాలతో కూడిన విద్యను, సాంకేతిక పరిజ్ఞానంతో కూడినటువంటి విద్యను అందించాలని, నేడు సమాజంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా సాంకేతిక పరిజ్ఞానానికి సంబంధించిన అనేక రకాలైన ఉద్యోగావకాశాలు ఉపయోగించుకోవడం కోసం మన విద్యార్థుల నైపుణ్యాలను మెరుగుపరచాలి, ప్రపంచస్థాయి పోటీలో వారు నిలబడాలనే గొప్ప ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి గారు హాస్టళ్లన్నింటినీ రెసిడెన్షియల్ పాఠశాలలుగా మార్చడానికి ఒక నిర్ణయం తీసుకున్నారు. ఈవిషయంలో గౌరవసభ్యుల అభిప్రాయాన్ని కూడా తీసుకుంటాము. చెప్పడానికి సులభంగా ఉన్నప్పటికీ ఇది ఆచరణలో సంక్లిష్టంగా ఉంటుంది. ఎందుకంటే, ఒక హాస్టల్‌ను మనం కన్‌వర్ట్ చేస్తున్నప్పుడు ఆ హాస్టల్ విద్యార్థులు వెళ్లే ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు తగ్గిపోవడం, అక్కడ పనిచేసే ఉపాధ్యాయులకు పనిలేకపోవడం జరుగుతోంది. వాటి గురించి కూడా అధ్యయనం చేయడానికి విద్యాశాఖ, ఎస్సీ సంక్షేమం, గిరిజన సంక్షేమం మరియు ఆర్థిక శాఖ ఉన్నతాధికారులతో కూడిన ఒక కమిటీని నియమించడం జరిగింది. అన్ని శాఖలను కలుపుకుని, ప్రజాప్రతినిధుల యొక్క అభిప్రాయాలను సేకరించుకుని, ఏవిధంగా ముందుకు వెళ్లాలనే దానిపై ఉన్నతాధికారుల కమిటీ కొన్ని సిఫార్సులతో కూడిన ఒక నివేదిక ఇచ్చింది. ఆ కమిటీ ఇచ్చిన సిఫార్సుల ప్రకారం ముందుకు వెళ్లి ఎటువంటి ఇబ్బంది లేకుండా హాస్టళ్లను రెసిడెన్షియల్ పాఠశాలలుగా కన్‌వర్ట్ చేసే ప్రక్రియను విజయవంతంగా పూర్తిచేసి రెసిడెన్షియల్ పాఠశాల విద్యావిధానం ద్వారా ఎస్సీ, ఎస్టీలకు విద్యను అందించే ప్రథమ రాష్ట్రంగా భారతదేశంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం గుర్తింపు పొందే విధంగా నేడు మేము ముందుకు వెళుతున్నాము. మిగిలిన రాష్ట్రాలకు ఆదర్శ రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఉండాలని మేము ప్రయత్నం చేస్తున్నాము.

గౌరవసభ్యులు చెప్పినట్లు, ఇంగ్లీషు మీడియం మరియు తెలుగు మీడియం విద్యకు సంబంధించి కూడా వారి అభిప్రాయాలను స్వీకరించడం జరిగింది. మొదటి తరగతులలో మాతృభాషలో బోధించి, ఆ తరువాత ఇంగ్లీషు మీడియంలో విద్యను బోధించాలని వారు మంచి సూచన ఇచ్చారు. విదేశాల్లో కూడా అది విజయవంతంగా అమలుచేస్తున్నారు. వారు ఇచ్చిన సలహాను కూడా పాటిస్తామని నేను తమరిద్వారా వారికి తెలియజేస్తున్నాను.

కరకంబాడిలో ఒక హాస్టల్‌ను తప్పకుండా మంజూరు చేయడం జరుగుతుందని నేను గౌరవసభ్యులకు తమరిద్వారా తెలియజేస్తున్నాను. శ్రీశైలం దూరంగా ఉంటుంది కాబట్టి దోర్నాలలో ప్రాజెక్టు అధికారి, ఐ.టి.డి.ఏ. కార్యాలయానికి ఒక అనుబంధ కార్యాలయంగా ఒక బ్రాంచి ఆఫీసును మేము ప్రారంభించడం జరిగింది. దోర్నాలలో ఉన్న కార్యాలయంలో ఎవరైనా ఇచ్చిన వినతిపత్రాలను పరిష్కరించవచ్చనే ఉద్దేశ్యంతో ఒక నూతన కార్యాలయాన్ని దోర్నాలలో ప్రారంభించడం జరిగింది. అదేవిధంగా, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి విషయాన్ని కూడా పరిశీలిస్తాము. గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడు గారి నాయకత్వంలో గిరిజనుల అభివృద్ధికి, సంక్షేమానికి చిత్తశుద్ధితో పనిచేసి మిగిలిన సామాజిక వర్గాలతో సమానంగా వారి అభ్యున్నతి కోసం కృషిచేయడం జరుగుతుందని నేను తమరిద్వారా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను.

గౌరవ సభ్యురాలు మాట్లాడుతూ, పబ్లిసిటీకి సంబంధించి అడ్వాన్సుల గురించి కూడా అడిగారు. సమాచార మరియు ప్రజా సంబంధాల శాఖకు మేము బడ్జెట్‌ను కేటాయిస్తాము. ఈ బిల్లుల చెల్లింపులు ఆ శాఖ ద్వారా జరుగుతాయి. వారివద్ద నుంచి మేము ఆ వివరాలను సేకరించి గౌరవ సభ్యురాలికి అందజేయడం జరుగుతుందని నేను తమరిద్వారా గౌరవసభ్యురాలికి తెలియజేస్తున్నాను.

చైతన్యం తీసుకురావడానికి ఉపయోగించే నిధులు కాబట్టి చైతన్యం అనేటటువంటి మాటను వాడితే మంచిది. వారిలో చైతన్యాన్ని, నమ్మకాన్ని, స్ఫూర్తిని, విశ్వాసాన్ని కలిగించి నూతన పథకాలన్నింటినీ కూడా గిరిజన సోదర సోదరీమణులంతా ఉపయోగించుకుని ముందుకు వెళ్లడానికి వీలుగా నూరుశాతం ప్రతి ఒక్కరూ పనిచేయవలసిందిగా నేను తమరిద్వారా కోరుతున్నాను.

శ్రీమతి గుమ్మిడి సంధ్యారాణి: అధ్యక్షా, ప్రభుత్వ పాఠశాలల్లో కాంట్రాక్టు పద్ధతిలో పనిచేస్తోన్న ఉపాధ్యాయులకు నెలకు రూ.18 వేలు వేతనంగా చెల్లించడం జరుగుతోంది. సాంఘిక సంక్షేమ శాఖలో పనిచేస్తోన్న వారికి నెలకు రూ.16 వేలు చెల్లించడం జరుగుతోంది. గిరిజన ఆశ్రమ పాఠశాలలు లేదా గిరిజన పాఠశాలల్లో కాంట్రాక్టు ఉపాధ్యాయులుగా 24 గంటలు పనిచేస్తోన్న వారికి కేవలం రూ. 5 వేలు మాత్రమే చెల్లించడం జరుగుతోంది. దయచేసి ఈ బడ్జెట్‌లో అయినా సరే వారికి న్యాయం చేయాలని నేను తమరిద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

ఉ. 10.20

శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యం: గతంలో మేము వేసిన ప్రశ్నకు హామీ కూడా ఇచ్చారు.

శ్రీ రావెల కిషోర్‌బాబు: సి.ఆర్.టిలకు సంబంధించినంతవరకు రూ.1500 అందించడానికి ప్రభుత్వం సూత్రప్రాయంగా అంగీకరించింది. ఏ వ్యత్యాసాలైతే ఉన్నాయో వాటన్నింటినీ తప్పకుండా సరిచేసి నాయ్యం చేస్తాము.

MR. CHAIRMAN: The two Questions i.e. Q.Nos. 8779 (32) and 9044(33) are postponed at the request of the Members.

## బిసిలకు నిధుల కేటాయింపులు

ప్రశ్న సంఖ్య.8999(34)
సర్వశ్రీ పిల్లి సుభాష్ చంద్రబోస్, మేకా శేషుబాబు, ఆదిరెడ్డి అప్పారావు, ఎమ్.ఎల్.సి.లు

గౌరవనీయులైన వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా?

అ) వెనుకబడిన తరగతుల సంక్షేమం కోసం 2014-15, 2015-16 సంవత్సరాలలో కేటాయించిన, విడుదల చేసిన నిధుల మొత్తం ఎంత?

ఆ) వాటిలో ఖర్చు చేసిన నిధుల మొత్తం ఎంత?

గౌరవనీయులైన వెనుకబడిన తరగతుల సంక్షేమం, సాధికారత, చేనేత & ఆబ్కారీ శాఖ మంత్రి (శ్రీ కొల్లు రవీంద్ర):

అ & ఆ) 2014–15, 2015–16 సంవత్సరాలలో వెనుకబడిన తరగతుల సంక్షేమం కోసం కేటాయించిన, విడుదల చేసిన మరియు ఖర్చు చేసిన నిధుల మొత్తాన్ని దిగువ చూపడమయింది.

(రూ. కోట్లలో)

| వరుస సంఖ్య | ఆర్థిక సంవత్సరం | మొత్తం కేటాయింపు | విడుదలలు | ఖర్చు చేసిన మొత్తం |
|---|---|---|---|---|
| 1) | 2014–15 | 2730.34 | 2620.93 | 2242.16 |
| 2) | 2015–16 | 3295.02 | 3135.01 | 2415.05 |

SRI PILLI SUBHASH CHANDRA BOSE: Chairman Sir, What was the Plan Budget for the years 2014-15, 2015-16? In which, how much per centage of amount allocated for the B.C. Welfare Development?

శ్రీ అంగర రామమోహన్ (స్థానిక సంస్థలు – పశ్చిమ గోదావరి): అధ్యక్షా, ఈ సంవత్సరం బడ్జెట్‌లో బిసిలకు పెద్ద ఎత్తున రూ.9000 కోట్ల వరకు నిధులు కేటాయించారు. కానీ 2015–16 వ ఆర్థిక సంవత్సరంలో అధికారులు కొంత కోత కూడా విధించారని తెలియజేస్తున్నాను. పెండింగ్ ఉన్న యూనిట్లన్నింటినీ వెంటనే మంజూరు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని మీద్వారా గౌరవ మంత్రివర్యులను కోరుతున్నాను.

డాక్టర్ ఎం.గేయానంద్: అధ్యక్షా, బి.సి ఉప ప్రణాళికను గత సంవత్సరం అమలుచేస్తామన్నారు. ఈ సంవత్సరం కూడా పెడుతున్నట్లు చెప్పారు. దానికోసం ఒక కమిటీ వేశారు. ఉప ప్రణాళిక ఎలా ఉండాలనే అంశాలను ప్రభుత్వం చెప్పడం జరిగింది. ఆ కమిటీ వివరాలేమిటి? అసలు ఆ కమిటీ ఏమైంది? ఏ విధంగా కేటాయింపులుచేసి అమలుచేస్తున్నారనేది కూడా తెలియజేయండి.

శ్రీ ఆదిరెడ్డి అప్పారావు(శాసనసభా నియోజక వర్గం): అధ్యక్షా, ఈ నిధుల విడుదల, ఖర్చు వివరాలను పరిశీలిస్తే 2014–15 సంవత్సరంలో సుమారు నాలుగు కోట్ల రూపాయలు, 2015–16 సంవత్సరానికి ఏడు కోట్ల రూపాయలు తగ్గించినట్లుగా ఉంది. అంటే ప్రతి సంవత్సరం ఈ బి.సిల సంక్షేమం కోసం విడుదల చేసిన నిధుల్ని ఖర్చు చేయకుండా తగ్గించడం చూస్తే వారికి అన్యాయం చేసే విధంగా ఉంది. అదేవిధంగా రాజమండ్రిలో బి.సిల హాస్టల్స్ నిర్మాణానికి నిధులేమైనా కేటాయించారా? లేదా? ఎందుకంటే ఆ హాస్టల్స్ అసంపూర్తిగా ఉన్నాయి. దానికోసం ఎటువంటి చర్యలు తీసుకుంటున్నదీ తెలియజేయగలరని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ కొల్లు రవీంద్ర: అధ్యక్షా, గౌరవనీయులు పిల్లి సుభాష్ చంద్రబోస్ గారు అడిగినటువంటి ప్రశ్న ఇది. 2014–15 సంవత్సరంలో రూ.2730 కోట్లు కేటాయించగా, అందులో ప్రణాళికా బడ్జెట్ కింద విడుదలచేసింది రూ.1122 కోట్లు, ఖర్చుచేసింది రూ.1065 కోట్లు. ప్రణాళికేతర బడ్జెట్ కింద రూ.1667 కోట్లు కేటాయించగా, విడుదల చేసింది రూ.1493 కోట్లు, ఖర్చుపెట్టింది రూ.1263 కోట్లు. 2015–16 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రూ.3295 కోట్లు కేటాయించగా, అందులో ప్రణాళికా బడ్జెట్ కింద

రూ.2824 కోట్లు కేటాయించగా, అందులో రూ.2186 కోట్లు ఖర్చు పెట్టడం జరిగింది. అలాగే ప్రణాళికేతర బడ్జెట్ కింద రూ.470 కోట్లు కేటాయిస్తే, అందులో రూ.228 కోట్లు ఖర్చుపెట్టడం జరిగింది.

ముఖ్యంగా గతంలో ప్రణాళికేతర బడ్జెట్ కింద ఉన్నటువంటి వాటిని ప్రణాళికా బడ్జెట్ కిందకు తీసుకురావడంవల్ల కేటాయింపుల్లో కొన్ని మార్పులు చేయడం జరిగింది. అదేవిధంగా బడ్జెట్‌లో ఎక్కడాకూడా తగ్గింపనేది జరగలేదు. ప్రతిసంవత్సరం కూడా వారికి కేటాయింపులు పెంచుకుంటూ భారతదేశ చరిత్రలోనే మొట్టమొదటిసారిగా ఆంధ్రరాష్ట్రంలో బి.సిల కోసం ఉప ప్రణాళికను ప్రవేశపెట్టిన ఘనత గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడు గారికే దక్కుతుంది. గత సంవత్సరం కేటాయించిన సుమారు రూ.6640కోట్లను వివిధ ప్రభుత్వ శాఖలద్వారా కేటాయించడం జరిగింది. ఈ సంవత్సరానికి సంబంధించి రూ.8832కోట్లు ఉప ప్రణాళిక కింద కేటాయించడం జరిగింది. ఆ నిధులను కూడా 33 ప్రభుత్వశాఖల ద్వారా ఖర్చు చేయడం జరుగుతుంది. అయితే గత ప్రభుత్వాలు వీరిని చాలా నిర్లక్ష్యం చేశాయి. బి.సి ఫైనాన్స్ కార్పోరేషన్‌ను అయితే దాదాపుగా నిర్వీర్యంచేశారు. గత పది సంవత్సరాలలో వాళ్ళు ఖర్చుపెట్టింది రూ.71 కోట్లు మాత్రమే. ఈరోజు మేము అధికారంలోకి వచ్చిన తరువాత కడప నుంచి వైయస్ఆర్ పార్టీకి సంబంధించిన వ్యక్తి డిసెంబర్‌లో కోర్టులో పిటిషన్ వేయడం, జూన్ వరకూ క్లియరెన్స్ రాకపోవడంతో కొంత ఇబ్బంది ఎదురైంది. ఆ క్లియరెన్స్ వచ్చిన తరువాత నుండి బి.సి ఫైనాన్స్ కార్పొరేషన్‌ద్వారా దాదాపు రూ.320కోట్లు ఖర్చుపెట్టడం జరిగింది. అలాగే నిర్వీర్యమైపోయిన బి.సి ఫెడరేషన్స్‌ను కూడా బలోపేతం చేసి గత నెల 13వ తారీఖున విజయవాడలో ఒక కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి మొట్టమొదటిగా 500 ఫెడరేషన్ సొసైటీలకు నిధులు అందచేయడం జరిగింది. ఇదేగాకుండా ఫీజు రీయింబర్స్‌మెంట్‌కింద ప్రతి సంవత్సరం దాదాపుగా రూ.1600 కోట్లు ఖర్చుపెట్టడం జరుగుతోంది. సుమారు పదిలక్షలమంది విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ కింద డబ్బులు ఇస్తున్నాము. గత ప్రభుత్వం పెట్టిన రూ.1000 కోట్ల బకాయితోపాటు, గత సంవత్సరానికి సంబంధించినటువంటి రూ.1660 కోట్లకు సంబంధించిన ప్రతి రూపాయి కూడా ఖర్చుపెట్టి బి.సి విద్యార్థులలో ఒక చైతన్యాన్ని తీసుకువచ్చి చదువుకోవడానికి అవకాశం కల్పిస్తున్నాం. ఇదేగాకుండా ఈరోజున విదేశాల్లో ఉండి చదువుకోవడం కోసం కూడా ఒక కార్యక్రమాన్ని ఏర్పాటుచేస్తూ బిసిల్లో చైతన్యాన్ని తీసుకురావడానికి కృషిచేస్తున్నాం. భవిష్యత్తులో స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్స్‌ను కూడా అభివృద్ధిపరచి కులవృత్తిని, చేతివృత్తిని కూడా అభివృద్ధిలోకి తీసుకురావాలనే ఉద్దేశంతో గౌరవ ముఖ్యమంత్రిగారు ఏప్రిల్ మాసం నుంచి వర్క్‌షాపులను కూడా ఏర్పాటుచేయడం జరుగుతుంది. గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా ఈరోజున బి.సిలకు అత్యధిక నిధులు కేటాయించిన ఘనత మన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుగారికే దక్కుతుంది.

SRI PILLI SUBHASH CHANDRA BOSE( Assembly Constitutency): how much per centage of amount allocated for the B.C. Welfare Development in the Plan Budget ? బి.సిలకు ప్లాన్ బడ్జెట్‌లో మీరు ఎంత శాతం కేటాయించారు?

శ్రీ కొల్లు రవీంద్ర: ఈ సంవత్సరం ప్లాన్ బడ్జెట్‌లో దాదాపుగా 18 శాతం అంటే రూ.8840 కోట్లు కేటాయించడం జరగింది.

SRI PILLI SUBHASH CHANDRA BOSE: I am asking how much per centage of amount allocated for the B.C. Welfare Development in the Plan Budget ?

శ్రీ కొల్లు రవీంద్ర: 2015-16 సంవత్సరంలో మొట్టమొదటిసారి మేము సబ్‌ప్లాన్ ప్రవేశపెట్టాము. గత సంవత్సరం రూ.6640 కోట్లు మేము సబ్‌ప్లాన్ కింద ఇచ్చాము. దాదాపు 19 శాతముంటుంది. అవసరమైతే మీరు ఒకసారి కేలిక్యులేట్ చేసుకోవచ్చు.

శ్రీ ఆదిరెడ్డి అప్పారావు: అధ్యక్షా, బిసిలకు 33 శాతం రిజర్వేషన్‌ను పెంచుతామనే విషయం మేనిఫెస్టోలో చెప్పారు కాబట్టి, ఆ దిశగా ఏమైనా ప్రయత్నాలు జరుగుతున్నాయా, లేదా అనే విషయాన్ని తెలియజేయాల్సిందిగా మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ కొల్లు రవీంద్ర: అధ్యక్షా, రిజర్వేషన్స్‌లకు సంబంధించి మొట్టమొదటి అసెంబ్లీ సమావేశాల్లో తీర్మానం చేసి చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్స్ ఇవ్వాలని మొత్తం అయిదు అంశాలతో తీర్మానంచేసి కేంద్ర ప్రభుత్వానికి పంపించడం జరిగింది. తప్పకుండా అమలుచేయడానికి ఈ ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉంది.

శ్రీ గాదె శ్రీనివాసులునాయుడు: అధ్యక్షా, అంబేద్కర్ ఓవర్సీస్ విద్యానిధి కింద విదేశాల్లో ఉన్నతవిద్య కోసం, ఎన్.టి.ఆర్ విద్యోన్నతి పథకం కింద సివిల్ సర్వీసు పరీక్షల కోచింగ్ కోసం, చంద్రన్న చేయూత పథకం ద్వారా నైపుణ్య శిక్షణ కోసం కొన్ని స్కీములు పెట్టారు. అది విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటోంది. కానీ ఇవి ఎస్.సి, ఎస్.టి విద్యార్థులకు మాత్రమే అమలవుతున్నాయి. బి.సి విద్యార్థులకు అమలుకావడంలేదనే విషయాన్ని మీద్వారా మంత్రిగారి దృష్టికి తీసుకువస్తున్నాం. అది ఏ రోస్టర్‌లో చేస్తున్నారు? బి.సిలకు కూడా అదే పద్ధతిలో చేసే ఉద్దేశమేదైనా ఉంటే తెలియపరచగలరని మనవి చేస్తున్నాను.

శ్రీ అంగర రామమోహన్: అధ్యక్షా, పశ్చిమగోదావరి జిల్లాలో 2015-16వ ఆర్థిక సంవత్సరంలో చాలా యూనిట్స్ పెండింగ్‌లో ఉన్నాయి.

10.30am

శ్రీ కొల్లు రవీందర్ః అధ్యక్షా, సభ్యులు శ్రీ అంగర రామమోహన్ అడిగిన ప్రశ్నకు సంబంధించి తప్పకుండా 2015-16వ ఆర్థిక సంవత్సరంలో అప్లై చేసుకున్న వారి అప్లికేషన్స్ అన్నీ కూడా ఈ సంవత్సరం మార్చి నెలాఖరులోగా పూర్తి చేయాలని, నిన్ననే కర్నూలులో రూ.70 కోట్లు విడుదల చేయడం జరిగింది. మార్చి నెలాఖరులోగా అవి పూర్తయితే ఈసంవత్సరంలోనే వాటిని క్లియర్ చేస్తాము. లేకపోతే వచ్చే 2016-17 వ ఆర్థిక సంవత్సరంలో పూర్తి చేస్తాము. అలాగే సబ్‌ప్లాన్‌కి సంబంధించి గతంలో కమిటీ ఏమీ లేదు. అయితే, ఇప్పుడు ఒక కమిటీని కానిస్టిట్యూట్ చేసుకుని, దాని ద్వారా మొత్తం రూ. 8,832 కోట్ల నిధులను ఏరకంగా, ఏ డిపార్టుమెంటు ద్వారా ఖర్చు చేయాలనే ప్లాన్ తయారు చేసుకోవడం జరిగింది. "అంబేద్కర్ ఓవర్సీస్ విద్యానిధి" పథకం గతంలో సోషల్ వెల్ఫేర్ డిపార్టుమెంటులో ఉందని, అదేరకంగా "ఎన్.టి.ఆర్ విద్యానిధి" అనే కార్యక్రమం ద్వారా అరవై తొమ్మిది కోట్ల పది లక్షలు కేటాయించాము. ప్రతి విద్యార్థికి విదేశాలలో చదువుకునేందుకు రూ.10 లక్షలు ఈ బడ్జెటు ద్వారా కేటాయించేందుకు అవకాశం కలిగించడం జరిగింది. 13 స్టడీ సర్కిల్స్‌లో కాంపిటీటివ్ ఎగ్జామ్స్‌కి కోచింగ్ ఇస్తున్నాము. కాంపిటీటివ్

ఎగ్జామ్స్‌కి సిద్ధమయ్యే వాళ్లందరిలో నైపుణ్యం పెంచేందుకు కృషి చేయడం జరుగుతుంది. ఇవి కాకుండా ప్రైవేటు సంస్థలలో కోచింగ్ తీసుకునే వారికి నిధులు కేటాయించుటకు పరిశీలన చేస్తున్నాము.

## రైతులకు ఉచిత విద్యుత్

ప్రశ్న నెం. 9021 (35)
సర్వశ్రీ సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, టి.డి.జనార్ధన్, ఎం.ఎల్.సిలు.

గౌరవనీయులైన ముఖ్యమంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) రాష్ట్రంలోని వ్యవసాయ పంప్ సెట్ల సంఖ్యకు సంబంధించిన వివరాలను జిల్లా వారీగా తెలుపండి?

ఆ) రైతులకు ఉచిత విద్యుత్తును సరఫరా చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం భరిస్తున్న మొత్తం వివరాలు తెలుపండి?

ఇ) రాష్ట్రంలో వ్యవసాయ రంగంలో ఇంధన సామర్ధ్యం కోసం చేపట్టిన చర్యలు ఏమిటి?

గౌరవనీయులైన ముఖ్యమంత్రిగారి తరఫున కార్మిక & ఉపాధి కల్పన, కర్మాగారాలు, యువజనులు & క్రీడలు, నైపుణ్యాల అభివృద్ధి మరియు వ్యవస్థాపకత శాఖ మంత్రి (శ్రీ కింజరపు అచ్చన్నాయుడు ):

అ) రాష్ట్రంలో వ్యవసాయ పంప్‌సెట్ల సంఖ్యకు సంబంధించిన వివరాలను జిల్లావారీగా అనుబంధంలో పేర్కొనడమయింది.

ఆ) 2015-16 సంవత్సరం కాలంలో ఉచిత విద్యుత్తును సరఫరా చేయడానికి రూ.3186 కోట్ల మొత్తాన్ని ప్రభుత్వం భరించింది.

ఇ) కెపాసిటర్‌ను ఏర్పాటు చేయడం, రాపిడి తక్కువగా ఉండే పీఠికవాటాలు మరియు హెచ్‌డిపిఇ పైపింగ్ మొదలైనటువంటి డిమాండ్ నిర్వహణ చర్యలు అనుసరించటాన్ని ప్రభుత్వం తప్పనిసరి చేసింది.

- సాధారణ పంప్‌సెట్ల స్థానంలో 5 (ఐదు) స్టార్ ఇంధన సమర్థత సామర్ధ్యం కలిగిన వ్యవసాయ పంప్ సెట్ల ఏర్పాటు, తూర్పు గోదావరి జిల్లా, రజా నగరం మండలంలో పైలెట్ ప్రాజెక్టుగా చేపట్టడమయింది. రూ.20 కోట్ల వ్యయంతో పైలెట్ ప్రాజెక్టులో 2496 పంప్ సెట్లను వర్తింపులోకి తీసుకొని రావడమయింది.
- 2016-17 సంవత్సరంలో, 1 లక్ష సాధారణ పంపు సెట్ల స్థానంలో, ఇంధన సామర్ధ్య పంపుసెట్లను ఏర్పాటు చేయాలని ప్రణాళిక రూపొందించడమయింది.

**శాసనపరిషత్తు ప్రశ్న నెం. 9021లోని (ఎ) ఖండానికి సమాధానం**

| వరుస సంఖ్య | జిల్లా | మొత్తం |
|---|---|---|
| 1. | శ్రీకాకుళం | 30232 |

| | | |
|---|---|---|
| 2. | విజయనగరం | 39448 |
| 3. | విశాఖపట్నం | 38736 |
| 4. | తూర్పుగోదావరి | 48769 |
| 5. | పశ్చిమగోదావరి | 93432 |
| 6. | కృష్ణా | 95816 |
| 7. | గుంటూరు | 95202 |
| 8. | ప్రకాశం | 148511 |
| 9. | నెల్లూరు | 164953 |
| 10. | చిత్తూరు | 300627 |
| 11. | కడప | 149236 |
| 12. | అనంతపురము | 226207 |
| 13. | కర్నూలు | 139110 |
| | మొత్తం | 1570279 |

శ్రీ టి.డి. జనార్థన్(నామినేటెడ్) : అధ్యక్షా, విద్యుత్ రంగంలో ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను అభినందించక తప్పదు. తెలుగుదేశం ప్రభుత్వం ఎప్పుడు అధికారంలోకి వచ్చినా విద్యుత్ రంగంలో సంస్కరణలు తీసుకువచ్చి వినియోగదారులకు, రైతులకు అనుకున్న సమయానికి విద్యుత్ ఇవ్వడం జరుగుతుంది. ఆంధ్రప్రదేశ్‌లో ఏ మూలకి వెళ్లినా గడియారంలో సమయం చూసుకుంటే చాలు, సరైన సమయానికి కరెంటు వస్తుందనే ముద్ర వేసుకున్నందుకు అభినందిస్తున్నాను. అయితే, ఇప్పుడు అధునాతనంగా సోలార్ పంపు సెట్లను పరిచయం చేశారు. వాటిని ఎంత తొందరగా అందుబాటులోకి తెస్తే రైతులకు అంత బాగుంటుంది. ఇంకో విషయమేమంటే, కొత్త అప్లికేషన్లేమైనా ఎంకరేజ్ చేస్తున్నారా? పెండింగ్ అప్లికేషన్‌లు ఎన్ని ఉన్నాయి? వాటిని ఎప్పుడు మంజూరు చేస్తారు. మంజూరు చేసే విషయంలో రైతులకు సులభతరమైన పద్ధతులతో ప్రో-యాక్టివ్‌గా చేయాలని నేను మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ గౌనివారి శ్రీనివాసులు(నామినేటెడ్) : అధ్యక్షా, గత పది సంవత్సరాలు వర్షాలు సరిగా కురవక బోరులు, బావులు ఎండిపోయాయి. దేవుడి దయవల్ల ఇటీవల వర్షాలు బాగా కురిశాయి. చెరువులు నిండి బోర్లు, బావులలో మరల నీరు నిండింది. కానీ, ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోతున్నాయి. ఎందుకంటే, ఒకేసారి అందరూ మోటార్లు ప్రారంభించడం వల్ల, ఓవర్‌లోడ్ అయి, ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోవడం జరుగుతోంది. వాటిని తిరిగి సకాలంలో ఏర్పాటు చేసే విషయంలో కింది స్థాయిలో కొద్దిగా స్తబ్ధత ఉంది. గతంలో తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో 24 గంటలలో ట్రాన్స్‌ఫార్మర్లు మరల ఏర్పాటుచేసేందుకు చర్యలు తీసుకోవడం జరిగింది. అదే విధానాన్ని కొనసాగించాలని మీద్వారా మంత్రిగారికి తెలియజేస్తున్నాను.

శ్రీ గుండుమల తిప్పేస్వామి(శాసనసభా నియోజక వర్గం) : అధ్యక్షా, సోలార్ పంపుసెట్లు 5 హెచ్.పి సామర్థ్యం ఉన్నవి ఇస్తామంటున్నారు. అనంతపురం జిల్లాలో దాదాపు 1500 అడుగుల లోతున నీరు ఉన్నది. అయితే, 5హెచ్.పి మోటార్ల శక్తి తక్కువ. కనీసం 10 నుంచి 15 హెచ్.పి వరకు సామర్థ్యం ఉన్న

పంపుసెట్లు ప్రభుత్వం సబ్సిడీపై ఇవ్వవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను. అదేవిధంగా హైఓల్టేజి విద్యుత్ సమస్య కారణంగా చాలా మోటార్లు కాలిపోతున్నాయి. హెచ్.పి.డి.ఎస్ (హై ఓల్టేజి పవర్ డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్) ద్వారా అనంతపురం జిల్లాలో అమలు చేయవలసిందిగా మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ బి. చంగల్ రాయుడు(శాసనసభా నియోజక వర్గం)ః అధ్యక్షా, ఏ.పి.ఎస్.పి.డి.సి.ఎల్ పరిధిలో ఉన్న జిల్లాల్లో వ్యవసాయ పంపుసెట్లకు విద్యుత్ సరఫరా రాత్రి 9 గంటల నుండి ఉదయం 4 గంటల వరకు చేస్తున్నారు. అదికూడా ఫిబ్రవరి నెల నుంచి ఇస్తున్నారు. రాత్రిపూట రైతులు విద్యుత్ సరఫరాని వినియోగించుకోవాలంటే చాలా ఇబ్బంది పడవలసి వస్తుంది. పాత పద్ధతినే అమలు చేస్తూ, పగటిపూటనే విద్యుత్ ఇచ్చేటట్లు చర్య తీసుకోవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ వెంకట సతీష్ కుమార్‌రెడ్డి సింగారెడ్డి (శాసనసభా నియోజక వర్గం) ః అధ్యక్షా, ఇంతకు ముందు రైతులు 7 గంటలు నిరంతరాయంగా విద్యుత్ కావాలని కోరిన మాట వాస్తవం. అయితే ఇటీవల భూగర్భ జలం బాగా ఇంకిపోయింది. వేసవిలో 7 గంటలపాటు నీటికోసం నిరంతరంగా మోటారు వాడితే నీరు సరిపోయినంత ఉండదు కాబట్టి, కొన్ని కొన్ని ప్రాంతాలలో రైతులు రెండు విడతలుగా ఒకసారి 4 గంటలు, మరొకసారి 3 గంటలు ఇస్తే బాగుంటుందని అడుగుతున్నారు. అయితే ఈ విషయంలో రాష్ట్రం మొత్తం మీద ఒకేవిధంగా ఉండేలా కాకుండా, ఒకొక్క సబ్ స్టేషన్ కింద తీసుకుని సమస్యని పరిష్కరిస్తే బాగుంటుందని చాలా మంది రైతుల దగ్గర నుంచి సూచనలు వస్తున్నాయి. దానిని చూడవలసిందిగా మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ కె. అచ్చన్నాయుడుః అధ్యక్షా, విద్యుత్ విషయానికి వస్తే, ప్రభుత్వాన్ని, ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడుగారిని యావత్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అభినందిచవలసి ఉంది. శ్రీ నారా చంద్రబాబు నాయుడుగారు ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన రోజు నాటికి వ్యవసాయానికి విద్యుత్ ఎప్పుడు వస్తుందో, ఎప్పుడుపోతుందో తెలియని పరిస్థితి ఉంది. గ్రామాలలో రోజుకి 18 గంటల పాటు విద్యుత్ సరఫరా లేక సామాన్య ప్రజలందరూ కూడా ఎన్ని ఇబ్బందులు పడ్డారో మనందరికీ కూడా తెలుసు. దీనితోపాటు చాలా వరకు పరిశ్రమలన్నీ మూత పడి, నిరుద్యోగులు రోడ్డున పడ్డారనేది మనం ఒప్పుకోవాలి. శ్రీ నారా చంద్రబాబు నాయుడుగారు ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన రెండు నెలలలో వ్యవస్థని గాడిలో పెట్టి, ఆంధ్రప్రదేశ్‌లోఅన్ని వర్గాలకు విద్యుత్ అందిస్తున్న సంగతి సభ్యులందరూ గ్రహించాలని ఈ సందర్భంగా కోరుతున్నాను. అయితే ప్రశ్న వ్యవసాయానికి, పంపుసెట్లకు సంబంధించినది. రైతులకి నాణ్యమైన విద్యుత్‌ను అందించాలనేది ఒకటైతే, దానితో పాటుగా విద్యుత్‌ని ఆదా చేయడం రెండవ అంశంగా తీసుకుని కార్యక్రమాలు చేస్తున్నాము.

గతంలో పంపుసెట్లలో నాణ్యత లోపించడం వల్ల, సరైన రీతిలో లేకపోవడం వల్ల ఇంటరప్షన్స్ బాగా వస్తున్నాయి. విద్యుత్ వినియోగం కూడా చాలా ఎక్కువగా ఉంటుంది. అందుకే మా ప్రభుత్వం వచ్చిన తరువాత సాధారణ పంపుసెట్ల స్థానంలో 5-స్టార్ పంపుసెట్లను అమర్చగలిగితే 30 శాతం రైతాంగానికి ఆదా జరుగుతుందని, కేంద్రప్రభుత్వంతో మాట్లాడి, ఈ విషయాన్ని మనరాష్ట్రంలో అమలు చేస్తున్నాము. అయితే

పంపుసెట్ల ఖరీదులో కూడా వ్యత్యాసం ఉంది. సాధారణ పంపుసెట్లు రూ. 40 వేలు అయితే 5-స్టార్ పంపుసెట్లు రూ.80వేలు. అంటే రూ.40 వేలు అదనంగా రైతుల మీద భారం పడుతుంది. అయితే ఈ భారం రైతు మీద వేయకుండా మా డిస్కమ్స్ రైతుపక్షాన చెల్లించి, ఈ పంపు సెట్లను అమరుస్తున్నాయి. దీనివల్లరైతుకు కట్టిన రూ.40 వేల రూపాయలు కూడా మూడున్నర సంవత్సరాలలో విద్యుత్ ఆదా అవడం వల్ల రిటర్న్‌గా డిస్కమ్స్‌కి వచ్చే అవకాశం ఏర్పడింది. కాబట్టి, రైతుకి ఒకపైసా ఖర్చులేకుండా 5-స్టార్ పంపుసెట్లను పెట్టి నాణ్యమైన విద్యుత్ ఇచ్చి, విద్యుత్‌ను ఆదా చేసి ప్రభుత్వం ఈ కార్యక్రమాలను చేస్తుంది. నెల్లూరు జిల్లాలో ప్రాజెక్టు ప్రారంభించడానికి కేంద్రం నుంచి వచ్చిన మంత్రి గారు ఆ సందర్భంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం చాలా బాగా పనిచేస్తోంది, మీకు ఈ సంవత్సరం లక్ష పంపుసెట్లకు అవకాశం ఇస్తున్నాము, మీరు ఏర్పాటు చేసుకోండని వారు చెప్పడం జరిగింది. అందుకుతగ్గ ప్రణాళికలు వేసుకొని కార్యక్రమాలు చేస్తున్నామని మీద్వారా సభ్యులందరికీ తెలియజేస్తున్నాను. దీనితోపాటుగా సోలార్ పంపుసెట్లు కూడా రాష్ట్రప్రభుత్వం ప్రోత్సహిస్తుంది. ఎంతమంది రైతులకు సోలార్ పంపుసెట్ల ఏర్పాటు మీద ఆసక్తి ఉందో వారిని దరఖాస్తులు పెట్టుకోమని పిలుపునిచ్చాము.

ఉ.10.40

రాష్ట్రంలోని 13 జిల్లాలలో సుమారు 4,57,000 మంది సోలార్ పంపుసెట్లకు సంబంధించి దరఖాస్తులు పెట్టుకున్నారు. వాటిని కూడా పరిశీలన చేసి, త్వరగా ఏర్పాటు చేసే ప్రయత్నాలన్నీ చేస్తున్నాము. ఈరోజు విద్యుత్తును మనం రైతాంగానికి మూడు గ్రూపులుగా ఇస్తున్నాము. అందులో ఒకటి ఉదయం 04.00 గం.ల నుంచి11.00 గం.ల వరకు, ఉ.11.00ల నుంచి సా.06.00 గం.ల వరకు, రాత్రి 9.00 గం.ల నుంచి ఉ.04.00 గం.ల వరకు విద్యుత్తును ఇస్తున్నాము. అయితే, రైతులు ఎక్కువమంది రెండు గ్రూపులుగా చేయమని కోరుతున్నారు. తప్పనిసరిగా వాటిని కూడా రెండు గ్రూపులుగా ఇచ్చేందుకు పరిశీలన చేస్తున్నాము. ఇంకా మనకు పరిస్థితులు ఇప్పుడిప్పుడే అనుకూలంగా వస్తున్నాయి కావున వీలయితే, ఏ ఒక్క రైతు ఇబ్బందిపడకుండా 09.00 గం.ల విద్యుత్తును ఇచ్చేందుకు కూడా ప్రభుత్వం ఆలోచన చేస్తున్నది. ఇంతకు ముందు గౌరవ సభ్యులు ఇప్పటివరకు ఎన్ని దరఖాస్తులు పెండింగులో ఉన్నాయని ప్రశ్నించారు. ఇప్పటివరకూ దాదాపు 1380 క్రొత్త దరఖాస్తులు పెండింగులో ఉన్నాయి. వాటిని ఈ సంవత్సరంలో పూర్తి చేయాలని ఆలోచన చేస్తున్నాము. అంతేగాకుండా, ఈ సంవత్సరం సోలార్ క్రింద దాదాపు 10,000 పంపుసెట్లను ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. అదేవిధంగా, 'ఎన్.టి.ఆర్ జలసిరి' అనే ఒక క్రొత్త పథకాన్ని ప్రభుత్వం చేపట్టింది. ఇది గౌరవ సభ్యులందరికీ తెలిసినదే. 13 జిల్లాలలో 1,20,000 పంపుసెట్లను రైతులకు ఇవ్వాలనే నిర్ణయం ప్రభుత్వం తీసుకుంది. ఇప్పటికే దరఖాస్తులను కూడా కాల్‌ఫర్ చేయడమే కాకుండా, ప్రభుత్వం గ్రౌండ్ వాటర్ డిపార్టుమెంటుతో కూడా మాట్లాడి, ఆయా ప్రాంతాలలో భూగర్భ జలాలు ఏ విధంగా ఉన్నాయో పరిశీలించి, తద్వారా పంపుసెట్లను ఏర్పాటు చేయాలనే ఆలోచన చేసిందని తమ ద్వారా తెలియజేస్తున్నాను. అంతేగాకుండా, విద్యుత్తు లోడ్ వల్ల చాలాచోట్ల ట్రాన్స్‌ఫార్మర్లు అన్నీ కాలిపోతున్నాయి. గతంలో ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోతే, పట్టించుకునే నాథుడు లేడు.

అక్కడ ఉన్న రైతులు తమ స్వంత డబ్బులు పెట్టుకుని, ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేసుకునే పరిస్థితి ఉండేది. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత, ఒక టైంబౌండ్ పెట్టుకుని, ఆన్‌లైన్‌లో చూసి ఎవరైనా సరే ఒక రైతు ఆ ప్రాంతాలలోని ట్రాన్స్‌ఫార్మర్ పోయిందని ఫిర్యాదు చేస్తే, ఆ ఫిర్యాదు అందిన 24 గంటలలోనే ట్రాన్స్‌ఫార్మర్లను అమర్చమని ఆదేశాలు ఇచ్చాము. ఎవరైనా అధికారులు అటువంటి వాటిపై స్పందించకపోతే, వారిపై తగిన చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రిగారు స్పష్టంగా చెప్పారు. అయితే, గతంలో ఈ వ్యవహారాలన్నీ మనం అమలు చేయకపోవడం వల్ల ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోయాయి. ఇప్పుడు అటువంటి ఇబ్బందులు లేకపోవడం వల్ల నాణ్యమైన విద్యుత్తును రైతులందరికీ అందించగలుగుతున్నాము. అలాగే, విద్యుత్తు లైన్లను కూడా పునరుద్ధరించి, అన్ని కార్యక్రమాలలో విద్యుత్తు వ్యవస్థను ఒక గాడిలో పెట్టాము. మరొక చెప్పుకోతగిన అంశం ఏమిటంటే, ఆంధ్రప్రదేశ్ విద్యుత్ సంస్థను చూసి, భారతప్రభుత్వం మిగతా రాష్ట్రాలకు పాఠాలు చెప్పినటువంటి పరిస్థితి వచ్చిందంటే, అది మనందరి గొప్పతనం, మన ముఖ్యమంత్రి గారి గొప్పతనమని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. ఇంకా నేను చెప్పిన తరువాత, ఏ ప్రాంతంలోనైనా రైతులకు సంబంధించిన పంపుసెట్లకు సంబంధించి మేము ఇచ్చిన సమయంలో గానీ, లేకపోతే ట్రాన్స్‌ఫార్మర్లు పోయిన ప్రాంతాలలో కానీ, ఎవరైనా అధికారులు స్పందించకపోయినా, ఇతరత్రా విద్యుత్తుకు సంబంధించిన సమస్యలు ఉన్నా, మా దృష్టికి తీసుకువచ్చినట్లయితే, తప్పనిసరిగా వాటన్నింటిని పరిష్కరిస్తామని తమ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. అదేవిధంగా విద్యుత్ వ్యవస్థను ఈ దేశంలోనే ఒక మోడల్ వ్యవస్థగా తీసుకురావాలని ప్రయత్నం చేశాము. అందులో సఫలీకృ తులమయ్యాము. భవిష్యత్తులో మరింత ముందుకు వెళతామని మీ ద్వారా గౌరవ సభ్యులందరికీ తెలియజేస్తున్నాను.

శ్రీ శిల్పా చక్రపాణి రెడ్డి(స్థానిక సంస్థలు - కర్నూలు) : అధ్యక్షా, క్రొత్తగా ఏర్పడిన సబ్‌స్టేషన్లలో ఈరోజున డి.ఈ.లు, ఎస్.ఈలు ఉద్యోగాలను అమ్ముకుంటున్నారు. ఆ ఉద్యోగాలలో ఇప్పుడు ఎక్కువగా బేరాలు పెట్టారు. ఎక్కడ సబ్‌స్టేషన్లలో చూసినా కూడా ఇదే విధంగా ఉంటోంది. కాబట్టి, వీటికి సంబంధించి వివరణ ఇవ్వవలసిందిగా తమ ద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ వాకాటి నారాయణ రెడ్డి(స్థానిక సంస్థలు - నెల్లూరు) : అధ్యక్షా, ఈరోజు సభలో జరిగేటటువంటి ఈ ప్రశ్న పైన కూడా గౌరవ సభ్యులు చాలావరకు సానుకూలంగా స్పందిస్తున్నారంటే, తప్పకుండా ప్రభుత్వం విద్యుత్తు విషయంలో చాలా బాగా పనిచేస్తున్న విషయాన్ని సభకు కూడా తెలియజేస్తున్నాము. ఇకపోతే, 5 హెచ్‌పి వరకు సోలార్ పంపుసెట్లను రైతులకు ఇస్తున్నారు. వాటిని 50 హెచ్‌పి నుంచి ఇంకా పెంచినట్లయితే, మరింత విద్యుత్తు ఆదా అవడానికి అవకాశం ఉంటుంది. దాని వల్ల రైతులందరికీ మరిన్ని ఎక్కువ గంటలు విద్యుత్తును అందించడానికి అవకాశం ఉంటుంది. అనంతపురం గానీ, మా ప్రాంతంలో కూడా నదీ జలాలు పూర్తిగా ఎండిపోయినప్పుడు ఇంచుమించు 80, 120, 200లు, 300ల అడుగుల లోతు నుంచి భూగర్భ జలాలను తీసుకుంటున్నాము. భూమిలోపల అంత లోతుకు వెళ్ళాలంటే, మాకు ఉండే 5 హెచ్‌పి మోటారు కెపాసిటీ సరిపోవడం లేదు. వీటికి సంబంధించి రైతులందరూ ఆందోళన చేస్తున్నారు. వీటి కెపాసిటీని కొంతవరకు పెంచినట్లయితే, ప్రభుత్వానికి, రైతులకు

కూడా ఉపయోగంగా ఉంటుంది. కాబట్టి, వీటిమీద కూడా తగిన చర్యలు తీసుకోవలసిందిగా తమ ద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ కె. అచ్చన్నాయుడు: అధ్యక్షా, వ్యవసాయ పంపుసెట్లు, సోలార్ విధానాన్ని మనం రైతుల భాగస్వామ్యంతో చేయాలి. మనం అధికారంలోకి వచ్చిన తరువాత ఈ విధానాన్ని ఇంట్రడ్యూస్ చేశాము. కానీ, వీటివలన రైతులకు అదనపు ఖర్చు అవుతుంది కాబట్టి, చాలామంది రైతులు ముందుకు రావడం లేదు. దానివల్ల మేము ఇప్పటికే రైతులను ఎడ్యుకేట్ చేసి, వీటివల్ల ఫలితాలు బావుంటాయని, భవిష్యత్తు కూడా బావుంటుందని, ప్రభుత్వం కూడా సబ్సిడీ ఇస్తుందని రైతులను ఎడ్యుకేట్ చేయడం జరుగుతోంది. చాలావరకు 5 హెచ్‌పి సోలార్ పంప్‌సెట్లను ఏర్పాటు చేయడానికి ప్రయత్నం చేస్తున్నాము. ఎక్కడైనాసరే, రైతాంగం ఇంతకంటే ఎక్కువ హార్స్‌పవర్ కావాలన్నా లేక 50 హెచ్‌పి కావాలన్నా తప్పనిసరిగా వారు దరఖాస్తులు పెట్టుకుంటే ఈ కార్యక్రమాలన్నీ పూర్తిచేస్తామని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. ఈరోజున మన రాష్ట్రంలో హై ఓల్టేజి సిస్టం అమలులో ఉంది. దానిని అనంతపురం జిల్లాలో కూడా అమలుచేయమని గౌరవ సభ్యులు అంటున్నారు కాబట్టి, తప్పనిసరిగా అమలుచేస్తామని తమ ద్వారా తెలియజేస్తున్నాను.

ఇక షిఫ్ట్ ఆపరేటర్ల విధానాన్ని మనం ప్రైవేటు ఏజన్సీలకు ఇస్తున్నాము. అయితే, వారు ఇష్టానుసారం ఎంపిక చేస్తున్నారు. వాటిని కూడా స్ట్రీమ్‌లైన్ చేయడానికి కొన్ని నియమ నిబంధనలు పెట్టాము. ఎక్కడెక్కడయితే ఈ విధంగా జరుగుతున్నదో, వాటన్నింటిని సరిచేసి, ఒక సిస్టం పెట్టుకుని, దాని ద్వారా ముందుకు వెళ్ళడానికి తప్పనిసరిగా ప్రయత్నం చేస్తామని తమ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. అంతేగాకుండా, గతంలో ఐటిఐ చదువుకున్న వారిని ఎక్కువగా విధులలోకి తీసుకోవడం జరిగేది. అయితే, ఇప్పుడు ఎటువంటి నిబంధనలను పాటించడం లేదు. ప్రస్తుతం వాటన్నింటిని పరిశీలన చేసి ఒక సిస్టం పెట్టి, వాటి ద్వారా అమలు చేస్తామని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

## కృష్ణా కాలువకు కోత

ప్రశ్న నెం. 9153 (37)
సర్వశ్రీ రాము సూర్యారావు, బొడ్డు నాగేశ్వరరావు, ఎం.ఎల్.సి.లు.,

గౌరవనీయులైన జల వనరుల శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

(అ) భారీ వర్షాల వల్ల కృష్ణా కాలువ కోసుకుపోయిన విషయం వాస్తవమేనా?
(ఆ) కాలువకు మరమ్మతు పనులు చేపట్టేందుకు ఏవైనా ప్రతిపాదనలు ఉన్నాయా?
(ఇ) అయితే, మరమ్మతులను ఎప్పటిలోగా పూర్తి చేయడమవుతుంది?

గౌరవనీయులైన జల వనరుల శాఖ మంత్రి (శ్రీ దేవినేని ఉమామహేశ్వర రావు)

(అ) లేదండీ, కృష్ణా కాలువ వ్యవస థలో ఎటువంటి క్రమక్షయం లేదు.

(ఆ),(ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు. రూ.4573.00 కోట్ల పరిపాలక మొత్తంలో కృష్ణా డెల్టాలు ఆధునికీకరణ క్రింద కాలువల మెరుగుదల పనులను చేపట్టడమయింది. ఆధునికీకరణ పనులను 2 సంవత్సరాల లోపు పూర్తి చేయడమవుతుంది.

శ్రీ రాము సూర్యారావు(ఉపాధ్యాయ నియోజక వర్గం – తూర్పు, పశ్చిమ గోదావరి): అధ్యక్షా, ఎప్పటిలోగా మరమ్మత్తులు పూర్తిచేస్తారో తెలియజేయాలని తమ ద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీమతి పమిడి శమంతకమణి : అధ్యక్షా, నీరు–చెట్టు కార్యక్రమం క్రింద చాలావరకు గౌరవ మంత్రిగారిని అభినందించవలసిన అవసరం ఎంతైనా ఉంది. ఎందుకంటే, ఈ రోజున అనంతపురం జిల్లాలో జలకళ అనేది ఒకటి ఏర్పాటైందంటే, రైతులందరు సంతోషిస్తున్నారు. ఆ ప్రాంతంలో పూడికతీత ద్వారా అనేక చెఱువులకు మరియు కాలువలకు మరమ్మత్తులు జరిగాయి. అయితే, మా ప్రాంతంలో మిడ్‌కెనాల్, సౌత్ కెనాల్ ఒక అతిపెద్ద కెనాల్ ఉన్నది. ఆ కెనాల్ ద్వారా సుమారు 28 డిస్ట్రిబ్యూటరీ ఛానల్స్ ఉన్నాయి. అయితే, అక్కడ తంబళ్ల డీప్‌కట్ అనేది ఒకటి ఉంది. దానికి ఎడమ వైపున సుబ్బరాయ సాగర్ ప్రాజెక్టుకు, కుడి వైపున ఉన్న గేటు ద్వారా పులివెందులకు త్రాగునీటిని పంపించడం జరుగుతోంది. అయితే, ఆ రెండు గేట్లు కూడా శిథిలావస్థ స్థితికి రావడం జరిగింది. ఆ కెనాల్స్‌కు లైనింగ్ లేనందువల్ల అక్కడ నీరంతా భూమిలోకి ఇంకిపోవడం, ఇల్లీగల్‌గా రైతులు బోర్లు వేసుకుని, పైపులు పెట్టుకోవడం జరుగుతోంది. ఆ డీప్ కెనాల్స్‌కు రెండు గేట్లను మరమ్మత్తులు చేసినట్లయితే, రోజుకు దాదాపు 600 క్యూసెక్కుల నీరు పులివెందుల ప్రాంతానికి వెళుతుంది. ప్రస్తుతం సభలో మన డెప్యూటీ ఛైర్మన్‌గారు కూడా ఉన్నారు. ఆయన కూడా ఈ విషయాలను సభలో రెయిజ్ చేయడం జరిగింది. గౌరవ మంత్రిగారు అన్ని కార్యక్రమాలను చేస్తున్నారు. అలాగే, మా అనంతపురం జిల్లాలో కూడా ఈ చిన్న మరమ్మత్తులు చేసినట్లయితే, శాశ్వతంగా ఆయన పేరు నిలచిపోతుందని తెలియజేస్తున్నాను.

శ్రీ దేవినేని ఉమామహేశ్వరరావు : అధ్యక్షా, గౌరవ సభ్యులు అడిగినట్లుగా రాబోయే, రెండు, మూడు సంవత్సరాలలో అన్ని మరమ్మత్తు పనులను త్వరితగతిన పూర్తిచేయడం జరుగుతుంది. అలాగే గౌరవ సభ్యురాలు శ్రీమతి పమిడి శమంతకమణిగారు చెప్పినట్లుగా సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇచ్చి, తప్పకుండా ఆ కార్యక్రమాలను కూడా పూర్తి చేస్తాము.

## పోలవరం ప్రాజెక్టు నిర్మాణం

ప్రశ్న నెం.8866 (38)
సర్వశ్రీ మహమ్మద్ జానీ, పీరుకట్ల విశ్వప్రసాద రావు, ఎం.ఎల్‌సి.లు.,

గౌరవనీయులైన సాగునీటి (జల వనరుల) శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

(అ) పోలవరం ప్రాజెక్టు పెండింగ్ పనులకు సంబంధించిన అంచనాను ఇటీవల సవరించిన విషయం వాస్తవమేనా?

(ఆ) ప్రాజెక్టు పనుల నిర్మాణాన్ని పూర్తి చేయడానికి పునరావాసం, పర్యావరణ అనుమతిని సమకూర్చే విషయంలో అనుమతులు పొందవలసి ఉన్న విషయం కూడా వాస్తవమేనా?

(ఇ) అయితే, ఆ వివరాలేమిటి? ఎప్పటిలోగా పోలవరం ప్రాజెక్టు నిర్మాణాన్ని పూర్తి చేయడమవుతుంది?

గౌరవనీయులైన జల వనరుల శాఖ మంత్రి (శ్రీ దేవినేని ఉమామహేశ్వరరావు):

(అ) రూ.16010.45 కోట్ల సవరించిన అంచనాలను 2011, జనవరిలో కేంద్ర ప్రభుత్వం ఆమోదించింది.

(ఆ -ఇ) లేదండీ, కేంద్ర ప్రభుత్వ పర్యావరణ, అటవీ మంత్రిత్వ శాఖ 25-10-2005 తేదీగల లేఖ నెం. జె-12011/74/2005 ఐఎ.1 ద్వారా పోలవరం ప్రాజెక్టుకు పర్యావరణ అనుమతిని మంజూరు చేసింది. కేంద్ర ప్రభుత్వ గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ 17-04-2007 తేదీగల లేఖ నెం. ఎఫ్.నెం.20011/15/2005-సిపి-ఆర్ (ఎన్‌జిఓ) ద్వారా ఎస్‌టిలు పిఎఎఫ్‌ల ఆర్ – ఆర్ ప్రణాళికకు అనుమతిని మంజూరు చేసింది.

పోలవరం ప్రాజెక్టు పనులు పురోగతిలో ఉన్నాయి. ఇప్పటివరకు దాదాపు 36 శాతం పనులను పూర్తి చేయడమయింది. మిగిలిన పనులను 2018, జూన్ నాటికి పూర్తి చేయాలని కార్యక్రమం రూపొందించడమయింది.

శ్రీ మహ్మద్ జాని(శాసనసభా నియోజక వర్గం) : అధ్యక్షా, ఈ పోలవరం ప్రాజెక్టుకు సంబంధించి రూ.16010.45 కోట్లు ఖర్చు అవుతాయని ఇచ్చిన అంచనా వ్యయం వివరాలు మన ముందు ఉన్నాయి. కానీ, ఆ అంచనా వ్యయం మరింత ఎక్కువ అవుతుందనేది నా అభిప్రాయం. ఈ లెక్క ఇప్పటికి సరిపోతుంది.

10.50 am

ఈ లెక్క సరిపోదు. మంత్రి గారూ.. వింటున్నారా? వింటున్నారు కదా. ఈ లెక్క సరిపోదు. నా లెక్క ప్రకారం ఇది పూర్తి కావాలంటే మీకు రూ.30,000 కోట్లు కావాలి. ఆ ప్రకారం ఈ అమౌంట్‌ని దానికివ్వాలి. ఆ ప్రకారం అలాట్ చేయాలి. బడ్జెట్‌లో రూ.3,500 కోట్లు పెట్టారు. అది పెంచకపోతే ఈ ప్రాజెక్టు పూర్తయ్యేందుకు అవకాశం లేదు. రెండవదేమంటే - ఈ ప్రాజెక్టు రెండేళ్లలో పూర్తవుతుందని నేను అనుకోను. 10 సంవత్సరాలు కూడా పట్టొచ్చు. కాబట్టి, శ్రద్ధ తీసుకుని పనులు పూర్తి చేస్తే ఈ ప్రాజెక్టు వల్ల రాష్ట్రానికి మేలు జరుగుతుంది. రైతులు బాగుంటారు. రాష్ట్రం కూడా వృద్ధి చెందుతుంది, పంటలు పండటానికి అవకాశం ఉంది. ఆ రకంగా పని చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ దేవినేని ఉమామహేశ్వర రావుః అధ్యక్షా, గౌరవ సభ్యులు చేసిన సూచనలకు ధన్యవాదాలు. నిన్న మీడియా మిత్రులు, రైతు సోదరులందరూ కూడా పోలవరం డ్యాం దగ్గరకు వెళ్లడం జరిగింది. మీడియాలో మీరు కూడా చూసే ఉంటారు. Fibro floatation tests అన్నీ కూడా అతివేగంగా జరుపుతున్నాము. డయాఫ్రం వాల్‌కు సంబంధించిన పనులు పూర్తి చేసేందుకు అటు అమెరికా నుండి, ఇటు జర్మనీ నుండి కూడా ఆధునిక, భారీ సాంకేతిక యంత్రాలను కూడా తీసుకువచ్చాము. ఈ డయాఫ్రం వాల్‌కు సంబంధించి 1.5 మీటర్ల వెడల్పు, దగ్గరదగ్గరగా 110 మీటర్లు అంటే 330 మీటర్లు భూమిలోకి వెళ్లాలి.

1941లో మహానుభావులు ఎంతోమంది కన్సీవ్ చేసిన ప్రాజెక్టు ఈ శ్రీరామపాదసాగర్ ప్రాజెక్టు. ఈ రోజు అది పోలవరం ప్రాజెక్టుగా చేపట్టడం జరుగుతోంది. రాబోయే మూడు సీజన్లను దృష్టిలో ఉంచుకుని, ఈ డయాఫ్రం వాల్ పనులు జూన్‌లో వరదలు వచ్చే లోపుగా వేగవంతం చేయాలని కార్యక్రమాలు చేపట్టాము. రెండవది, ఏదైతే అప్రోచ్ చానెల్ తీసుకుని, స్పిల్ వే పనులు రెండు కొండల మధ్య కూడా ప్రతిరోజూ లక్షా పదిహేను వేల క్యూబిక్ మీటర్ల ఎర్త్‌వర్క్‌ని స్పీడప్ చేశాము. రామాయపేట, పైడిపాక.. ఇలా గ్రామాలున్నాయి. ఆ మూడు గ్రామాల్లో 650 పునరావాస గృహాలను నిర్మించాము. డ్యాం సైట్‌లో 7 గ్రామాలున్నాయి. ఈ ప్రభుత్వం అధికారంలోకి రాగానే 4 గ్రామాల వారికి నచ్చజెప్పడంతో గిరిజన గ్రామాల వారంతా కూడా సహకరించి పెద్ద ఎత్తున పునరావాస గృహాలకు తరలివెళ్లారు. దానికి అనుగుణంగా డ్యాం సైట్‌లో మిగిలిన ఎర్త్‌వర్క్స్ చేయగలుగుతున్నాము. ఇంకా మూడు గ్రామాల వారికి కూడా నచ్చజెప్పి, 650 పునరావాస గృహాల్లోకి వారిని కూడా తరలించాలని రెవిన్యూ యంత్రాంగం ద్వారా వారిని బ్రతిమాలి, బామాలి ముందుకు తీసుకువెళుతున్నాము. వారు ఆ డ్యాం సైట్ ఖాళీ చేస్తే ప్రతి రోజూ 2,50,000 క్యూబిక్ మీటర్ల మేర ఎర్త్‌వర్క్ చేసుకునే అదృష్టముంది. ఆ స్పిల్‌వే పనులు వేగవంతమయ్యే అవకాశముంది.

అట్లాగే స్పిల్ అప్రోచ్ ఛానెల్, స్పిల్ ఛానెల్, స్పిల్‌వే పనులన్నీ ఒకప్రక్క చేస్తున్నాము. డయాఫ్రం వాల్ పనులతోబాటు, ఒకప్రక్కన ఎర్త్ టెస్ట్‌లన్నీ కూడా జరుగుతున్నాయి. మూడవ వారంలో గౌరవ ముఖ్యమంత్రి గారు కూడా పోలవరం ప్రాజెక్టుకు వస్తున్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఈ సంవత్సరం డయాఫ్రం వాల్ పనులు, రేపు రాబోయే డిసెంబరు కల్లా ఎర్త్ కం రాక్ ఫిల్ డ్యాం పనులు కూడా వేగవంతం చేయాలని, రాబోయే 2018, జూన్ కల్లా గ్రావిటీ ద్వారా నీళ్లు నిలబెట్టాలని, నీళ్లు తీసుకెళ్లాలని ఒక మహత్తర సంకల్పాన్ని పెట్టుకుని ముఖ్యమంత్రి గారు ఒక కార్యక్రమాన్ని చేసి, ఈసారి బడ్జెట్‌లో రూ.3660 కోట్లు పోలవరం ప్రాజెక్టుకివ్వడం జరిగింది. గతంలో చేసిన పనులన్నింటినీ కూడా మొన్న కేంద్ర జల వనరుల శాఖామంత్రి ఉమాభారతి గారి దృష్టికి, హోం మంత్రి రాజ్‌నాథ్ సింగ్ గారి దృష్టికి, అట్లాగే ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ గారి దృష్టికి కూడా తీసుకువెళ్లడం జరిగింది. మార్చి నెలలో అన్నా నిధులు వస్తాయనే ఆశాభావంతో ఉన్నాము. ఏ మేరకు నిధులు వస్తాయోనని ఎదురు చూస్తున్నాము.

పోలవరం ప్రాజెక్టు జాతీయ ప్రాజెక్టుగా ఉంది కాబట్టి, దీన్ని ఏవిధంగా ఇరిగేషన్ ఫండ్ క్రింద తీసుకునేది త్వరలో తెలియజేస్తామని ముఖ్యమంత్రి గారికి ఫైనాన్స్ మినిస్టర్ గారు తెలియజేశారు. జాతీయ ప్రాజెక్టు కాబట్టి మనం ఖర్చు చేసే ప్రతి ఒక్క రూపాయి కూడా కేంద్ర ప్రభుత్వం నుండి రీఇంబర్స్ చేసుకునే అవకాశం ఉంది. కాబట్టి, పనుల్లో ఆలస్యం ఉండకూడదని, మనకు ఎన్ని ఆర్థిక ఇబ్బందులున్నా కూడా పోలవరం ప్రాజెక్టుని 2018కి పూర్తి చేయాలని ముఖ్యమంత్రి గారు ఒక పట్టుదలతో, ధృఢ660 కోట్లు కేటాయించి పనులు పరిగెత్తిస్తున్నారు.

శ్రీ కంతేటి సత్యనారాయణ రాజు (నామినేటెడ్) : అధ్యక్షా, పట్టిసీమ ప్రాజెక్టు పోలవరం ప్రాజెక్టులో ఒక భాగమా, కాదా చెప్పమనండి.

శ్రీ దేవినేని ఉమామహేశ్వర రావు: అధ్యక్షా, పోలవరం ప్రాజెక్టు పనులు 2018కి పూర్తవుతాయి. కృష్ణా డెల్టాలో మంచినీటి కష్టాలు వస్తాయనే ఉద్దేశంతో మన రైతాంగాన్ని ఆదుకుని, రెండు జిల్లాలను కాపాడుకోవాలని ఈ సంవత్సరం 5 మోటార్ల ద్వారా 8.8 టిఎంసిలు పోలవరం రైట్ కెనాల్ ద్వారా తీసుకువెళ్లి కృష్ణా, గుంటూరు జిల్లాల్లో 2400 కోట్ల మేర పంట కాపాడుకున్నాము. ఆ మేరకు ఆ నీళ్లు

శ్రీశైలం నుండి రాయలసీమకు తీసుకువెళ్లి కర్నూలు, అనంతపురం జిల్లాల రైతాంగాన్ని కాపాడుకున్నాము. పట్టిసీమకు సంబంధించి ఇవాల్టి వరకు ఖర్చుపెట్టిన రూ.1200 కోట్లు రాష్ట్ర ప్రభుత్వమే ఖర్చుపెట్టింది. పోలవరం రైట్ కెనాల్ ఆ ప్రాంతంలో ఖర్చు చేసిన డబ్బులు, రూ.800 కోట్లు రైతాంగానికిచ్చిన డబ్బులు, హెడ్‌వర్క్ వర్క్స్, పోలవరం లెఫ్ట్ కెనాల్ మొదలైనవి పోలవరం ప్రాజెక్టు క్రిందకు వస్తాయి. పోలవరం ప్రాజెక్టు అధికారులు గానీ, కేంద్ర జలవనరుల శాఖ అధికారులు గానీ, కేంద్ర మంత్రి ఉమా భారతి గారు గానీ చాలా స్పష్టంగా ఇవన్నీ ఫాలోఅప్ చేస్తున్నారు. ముఖ్యమంత్రి గారు కూడా ఎప్పటికప్పుడు సంప్రదిస్తూనే ఉన్నారు. ఎప్పటికప్పుడు ఈ కార్యక్రమాలను ప్రధానమంత్రి గారి దృష్టికి తీసుకువెళుతున్నాము. అమరావతి శంకుస్థాపనకు వచ్చిన సమయంలో ప్రధానమంత్రి గారు స్వయంగా పట్టిసీమ ద్వారా వచ్చే నీళ్లు కృష్ణాలో కలిసేచోట పవిత్ర సంగమమైన ఇబ్రహీంపట్నం ఫెర్రీ కృష్ణా పాయింట్‌ని చూసి ప్రశంసించారు. డెఫినెట్‌గా పోలవరం ప్రాజెక్టుని 2018 నాటికి పూర్తి చేస్తాము.

మిస్టర్ ఛైర్మన్ః వెంకటేశ్వర్లు గారూ..మాట్లాడండి. By 11 am I am closing the Question Hour.

శ్రీ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు (స్థానిక సంస్థలు – గుంటూరు)ః అధ్యక్షా, చిన్న క్లారిఫికేషన్. ఈ పట్టిసీమ అనేది పోలవరంలో అంతర్భాగమా, కాదా అనేది ఇప్పటివరకు ఎక్కడా కూడా క్లారిటీ లేదు. ఎందుకంటే, చాలా సందర్భాల్లో ముఖ్యమంత్రి గారు పోలవరంలో అంతర్భాగమని చెబుతున్నారు. ఇటీవల పార్లమెంటులో ఒక క్వశ్చన్ వచ్చింది. పార్లమెంటులో పట్టిసీమ పోలవరంలో అంతర్భాగం కాదు, దీనికి సంబంధం లేదు అంటున్నారు. పట్టిసీమకు ఖర్చుపెట్టింది కూడా పోలవరం ప్రాజెక్టులో ఒక భాగమౌతోందా? ఆ అమౌంట్ కూడా కేంద్రం రీఇంబర్స్ చేయబోతోందా? ఇప్పుడున్నటువంటి దీంట్లో మీరు రెండు సంవత్సరాల్లో ఆ ప్రాజెక్టును పూర్తి చేయాలి. అయితే, ప్రాజెక్టు మొత్తం పూర్తి చేస్తున్నారా, లేక మొదటి దశ మాత్రమేనా? ఎందుకంటే, రెండు రకాల స్టేట్‌మెంట్‌లు వచ్చాయి. గవర్నరు గారు రిపబ్లిక్ డే రోజున చేసిన ప్రసంగంలో పూర్తిగా పోలవరం ప్రాజెక్టును పూర్తి చేస్తున్నామని అన్నారు. మొన్న గవర్నరు గారు చేసిన బడ్జెట్ ప్రసంగంలో మాత్రం ఫస్ట్ ఫేజ్ అన్నారు. మంత్రి గారు కూడా ఫస్ట్ ఫేజ్ అంటున్నారు. ఫస్ట్ ఫేజా, సెకండ్ ఫేజా, అసలు మొత్తం ఎన్ని ఫేజులున్నాయి? ఎప్పటికి పూర్తిగా కంప్లీట్ అవుతుంది? ఆ వివరాలు చెప్పమని మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీమతి టి.రత్నాబాయిఃఅధ్యక్షా, పోలవరం ప్రాజెక్టుకి సంబంధించి తూర్పు గోదావరి జిల్లాలోని గిరిజన ప్రాంతంలో వాళ్లకి ల్యాండ్ టు ల్యాండ్ గానీ, నష్ట పరిహారం గానీ చెల్లించకుండా పోలీసుల్ని పెట్టి, జెసిబిలను పెట్టి వాళ్లను బయటకు నెట్టేశారు. నష్ట పరిహారం మేము తరువాత ఇస్తామంటున్నారు. అసలు పరిహారం తరువాత ఇచ్చే చట్టమేదైనా ఉందా? అసలు వాళ్లు ఖాళీ చేసేటప్పుడే ఏమైనా ఇచ్చి పంపించాలి గానీ, బలవంతంగా పోలీసుల్ని పెట్టి నెట్టేశారు. వాళ్ల విషయం మీ దృష్టికి ఏమైనా వచ్చిందా? మీరు ఏమైనా చేయగలుగుతారా? అని మీ ద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను.

ఉ.11.00

శ్రీ సోము వీర్రాజుః అధ్యక్షా, నిర్వాసితుల విషయంలో అధికారులు చెప్పిన అంశాల మీద మంత్రివర్యులు పూర్తిగా ఆధారపడుతున్నారు. పోలవరం ప్రాజెక్టు పూర్తయితే కొన్ని వందల సంవత్సరాలు రైతులు ఫలితాను అనుభవిస్తారు. కానీ దీనిని త్యాగం చేసే నిర్వాసితులలో చాలామంది నిరుపేదలు, గిరిజన

రైతులు. వారి విషయంలో ఆర్ అండ్ ఆర్ ప్యాకేజి కింద రు.6వేల కోట్లు పెట్టారు. కానీ వారు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. వారి బాధలు వర్ణనాతీతం. మంత్రివర్యులు చాలా సందర్భాలలో చెప్పారు. ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీలో ఇప్పటివరకు ఖర్చు అయిన మొత్తం ఎంత? ఇంకా ఖర్చు పెట్టడానికి ముంపు మండలాలతో సహా ప్రభుత్వం దగ్గర ఎంత మొత్తం ఉందో ఆ లెక్కలు ఏమైనా ఉన్నాయా? రాజశేఖరరెడ్డిగారి ప్రభుత్వం, ఆ తరవాత కిరణ్‌కుమార్‌రెడ్డిగారి ప్రభుత్వం నుంచి నేటి మన ప్రభుత్వం దాకా ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీలో ఎంత మొత్తం ఖర్చు చేశారో, ఆ లెక్కలు ప్రభుత్వం దగ్గర ఉన్నాయా? రాబోయే రోజులలో ముంపు మండలాలలో ప్రధానంగా ఖర్చు పెట్టవలసినది ఉంది కాబట్టి ప్రధానంగా ఎంత ఉంటుందని మదింపు చేశారు? ఈ వివరాలు చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ దేవినేని ఉమమహేశ్వరరావుః అధ్యక్షా, పోలవరం ప్రాజెక్టుకు సంబంధించి 20 నెలల్లో ప్రాజెక్టు ప్రాంతానికి, డ్యామ్ దగ్గరకు ఇప్పటివరకు 20సార్లు వెళ్లాను. గౌరవసభ్యులు చెప్పిన చక్కటి సలహాలు, సూచనలు తప్పకుండా సానుకూల దృక్పథంతో తీసుకొంటాం. పోలవరం ప్రాజెక్టు పూర్తయ్యే లోపు ఇమ్మిడియట్ ప్రయోజనాలు పొందాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రిగారి మహాసంకల్పమే పట్టిసీమ ప్రాజెక్టు. దానికి అనుగుణంగా నీరిచ్చి ఈ సంవత్సరం రూ.2400కోట్ల విలువైన పంటను కాపాడుకున్నాం. పోలవరం ప్రాజెక్టులో డిపిఆర్‌లో భాగంగా పట్టిసీమ ప్రాజెక్టు లేదు. రాష్ట్ర ప్రభుత్వం నిధులు ఖర్చుపెట్టాం, దానికి కేంద్ర ప్రభుత్వం నిధులిస్తే సంతోషం. మంచి సంకల్పంతో పోలవరం ప్రాజెక్టు నిర్మాణం జరుగుతోంది. కేంద్రం నుంచి నిధులు వచ్చే విషయంలో ఆలస్యమవుతుందనే ఆలోచన కూడా చేయకుండా మనకు ఎన్ని ఆర్థిక ఇబ్బందులున్నప్పటికీ ముఖ్యమంత్రిగారు మంచి ఉద్దేశంతో రూ.3625 కోట్ల విలువైన పనులు చేస్తున్నారు. కొత్త ఆర్ఆర్ చట్టంలో ఉన్న నిబంధనలను దృష్టిలో పెట్టుకొని సుమారు రూ.8వేల కోట్ల నుంచి రూ.10వేల కోట్ల వరకు పునరావాసం కింద ఏడు ముంపు మండలాలలోని గ్రామాలకు సంబంధించిన కార్యక్రమాలన్నీ కూడా పూర్తిస్థాయిలో గిరిజనులు, గిరిజనేతరులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా పూర్తిస్థాయిలో కేంద్ర ప్రభుత్వ నూతన చట్టానికి అనుగుణంగానే రాష్ట్ర ప్రభుత్వం వర్కవుట్ చేస్తున్నాం. త్వరలోనే అవి రూపుదాల్చుకున్న తరవాత గౌరవసభ్యులకు, సభకు తెలియజేస్తాను. అట్లాగే ముంపు మండలాలలో రెండు నెలల కాలంలో డ్యామ్ సైట్ దగ్గర నాలుగు ముంపు మండలాలలో నాలుగు ముంపు మండలాలను బయటికి తీసుకొచ్చాం. అక్కడి గిరిజనులు పూర్తిగా సహకరించి ఆయా గ్రామాలను ఖాళీ చేశారు. గతంలో ఎకరాకు లక్షా ముప్పై వేలు, లక్షా నలభై వేలు ఇస్తుంటే అప్పుడు ప్రతిపక్షంలో ఉన్న చంద్రబాబు నాయుడుగారు ధర్నా చేసి అక్కడి డ్యామ్‌కు కుడి, ఎడమ వైపుల ఆరేడు గ్రామాలలోని నిర్వాసిత గిరిజనులకు డబ్బులు ఇప్పించారు. ప్రస్తుతం కూడా గిరిజనులను ముంపు ప్రాంతాలనుంచి బయటికి తీసుకువచ్చి వారికి సరైన పరిహారం అందించడంతోబాటు పెళ్లీడు వచ్చిన ఆడపిల్లలకు రూ.5లక్షలు ఇచ్చి నాలుగు గ్రామాలలో సహాయ కార్యక్రమాలు చేపడుతున్నాం. మూడు గ్రామాలలోని 650 ఇళ్లను కూడా తరలించడానికి వారికి నచ్చచెప్పి జిల్లా కలెక్టర్, అధికార యంత్రాంగం చర్యలు తీసుకుంటున్నారు. డ్యామ్ నిర్మాణాన్ని నిలిపివేయడానికి కొంతమంది నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్‌లో కేసులు వేసి పనులు ఆపమని కోరుతున్నారు. హైకోర్టులో, సుప్రీంకోర్టులో కూడా కేసులు వేస్తున్నారు. ప్రత్యేక కమీషన్లకు పనులు నిలిపివేయమని ఫిర్యాదులు పంపిస్తున్నారు. ఎన్ని పంపించినా కూడా పేద గిరిజనులను కాపాడుకోవాలి. వారందరూ సహకరించి పోలవరం నిర్మాణానికి సహకరిస్తున్నారు. గౌరవసభ్యుల సలహాలను, సూచనలను పరిగణనలోకి తీసుకొని గిరిజనుల పూర్తి సహాయసహకారాలు తీసుకొని, మధ్య దళారీలు లేకుండా ఆ డబ్బును పేద గిరిజనులకు నేరుగా అందే విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుగారు చర్యలు తీసుకుంటున్నారని మీద్వారా సభ్యులకు తెలియజేస్తున్నాను.

# రావులపాలెంలో ట్రాఫిక్ సిగ్నల్

ప్రశ్న నెం.8807 (40)
శ్రీ రెడ్డి సుబ్రహ్మణ్యం, ఎమ్మెల్సీ.

గౌరవనీయులైన ఉప-ముఖ్యమంత్రి (హోం వ్యవహారాలు) గారు దయచేసి ఈ కింద సమాచారం తెలియజేస్తారా?

అ) తూర్పు గోదావరి జిల్లా కొత్తపేట నియోజకవర్గంలోని రావులపాలెం సెంటర్ వద్ద జాతీయ రహదారిపై ట్రాఫిక్ సిగ్నల్స్‌ను ఏర్పాటుచేసే ప్రతిపాదన ఏదైనా ఉన్నదా;
ఆ) అయితే, దానిని ఎప్పటిలోగా చేపట్టడమవుతుంది?

గౌరవనీయులైన ఉప ముఖ్యమంత్రి (హోం మరియు విపత్తు నిర్వహణ శాఖ మంత్రి) (శ్రీ నిమ్మకాయల చినరాజప్ప):

అ) అవునండీ.
ఆ) ట్రాఫిక్ సిగ్నల్స్‌ను ఏర్పాటుచేయడం కోసం కొనుగోళ్ల ప్రక్రియ మొదలైనది. త్వరలోనే ఏర్పాటుచేయడం జరుగుతుంది.

శ్రీ రెడ్డి సుబ్రహ్మణ్యం(స్థానిక సంస్థలు – తూర్పుగోదావరి) : అధ్యక్షా, రావులపాలెం సెంటర్ చాలా బిజీ సెంటర్. అటు విశాఖపట్నం ఇటు విజయవాడకు, కోనసీమకు ముఖద్వారం. అమలాపురం-బొబ్బర్లంక రహదారికి కోనసీమ ముఖద్వారం. అక్కడ ట్రాఫిక్ క్రమబద్ధీకరణ లేకపోవడం వల్ల చాలా యాక్సిడెంట్లు జరుగుతున్నాయి. ఆ సెంటర్‌లో జరిగిన యాక్సిడెంట్ల వివరాలు ప్రభుత్వం దగ్గర ఏమైనా ఉన్నాయా? లేవా? అక్కడ ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించడానికి సిగ్నల్ ఎప్పటిలోగా ఏర్పాటుచేస్తారని మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ నిమ్మకాయల చినరాజప్ప: అధ్యక్షా, రావులపాలెంలో ప్రస్తుతమున్న పరిస్థితి నాకు తెలుసు. అక్కడ ట్రాఫిక్స్ సిగ్నల్ ఏర్పాటుకు రూ.15లక్షలు ఇవ్వమని జిల్లా కలెక్టర్‌కు రికమెండ్ చేశాను. జిల్లా కలెక్టర్‌తో తొందరలోనే పర్స్యూ చేసి ఆ మొత్తం ఇప్పించి తొందరలోనే సిగ్నల్స్ ఏర్పాటుచేస్తామని తెలియజేస్తున్నాను.

MR. CHAIRMAN: Now, we all are going to Members Lounge of Assembly Buildings to participate in the Commonwealth Day Parliamentary Association Programme. After completing the said programme, we will meet again. Now, the House is adjourned.

(Then, the House, adjourned at 11-06 a.m.)

* * *

12.40pm

(విరామానంతరం సభ మరల మధ్యాహ్నం గం. 12.48 ని.లకు ప్రారంభమయింది.)

(గౌరవ ఛైర్మన్ అధ్యక్షస్థానం వహించారు.)

## 3. వాయిదా తీర్మానాలు :

MR. CHAIRMAN: Today, I have received two Adjournment Motion Notices.

The First Adjournment Motion given notice of by Sri Yandapalli Srinivasulu Reddy and Sri Vitapu Balasubrahmanyam, with regard to awarding time scale to 12,000 outsourcing and 5,000 contract employees working in Tirumala Tirupati Devasthanams and to fill-up the vacant posts in TTD, has been disallowed.

The Second Adjournment Motion given notice of by Dr. M. Geyanand with regard to implementation of BC Sub Plan and extending reservations to BCs in Private Sector in the State, has been disallowed.

శ్రీ యండపల్లి శ్రీనివాసులు రెడ్డి : అధ్యక్షా, మన రాష్ట్ర బడ్జెట్ తరువాత అత్యంత స్వయం ప్రతిపత్తి కలిగినటువంటిది తిరుమల తిరుపతి దేవస్థానం యొక్క బడ్జెట్ పెద్దది. 10 సంవత్సరాల క్రితం 16,000 మంది ఉద్యోగులు ఉండేవారు. ఇప్పుడు 6,700 ఖాళీలతో కేవలం 8,000 మంది మాత్రమే పనిచేస్తున్నారు. 10 సంవత్సరాల క్రితం 30,000 మంది భక్తులు వచ్చేవారు. ఇప్పుడు సగటున 70,000 నుండి 1,00,000 మందికి తగ్గకుండా భక్తులు వస్తున్నారు. తిరుమల తిరుపతి దేవస్థానంలో ప్రస్తుతం 12,000 మంది ఔట్ సోర్సింగ్, 5,000 మంది కాంట్రాక్టు ఉద్యోగులు పనిచేస్తున్నారు. వారికి టైం స్కేల్ ఇవ్వాలని కోరుతున్నాము. రాష్ట్ర పరిస్థితిని చూస్తే బడ్జెట్ లేదని,రెవెన్యూ లోటు ఉందని అనుకుంటున్నాము. కానీ తిరుమల తిరుపతి దేవస్థానం డిపాజిట్లు లేని బ్యాంకులు లేవు. అక్కడ ఉన్న ఖాళీలను భర్తీ చేస్తామని 5,6 సంవత్సరాలుగా దాట వేస్తున్నారు. కేవలం అతి తక్కువ వేతనంతో ఔట్ సోర్సింగ్‌లో పనిచేస్తున్న 12,000 మందికి టైం స్కేల్ ఇవ్వాలని, కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని కోరుతున్నాము. 30,000 మంది ఉద్యోగులతో నడవవలసిన సంస్థలో ఈ విధంగా ఖాళీలు ఉండటం వల్ల ప్రస్తుతం పనిచేస్తున్న ఉద్యోగులపై పని ఒత్తిడి విపరీతంగా ఉంటోంది. టిటిడిలో అన్ని విభాగాల ఖాళీలను భర్తీచేయాలని ఈ సందర్భంగా కోరుతున్నాము.

12.50 pm

శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యం: అధ్యక్షా, ఇప్పుడే నేను అక్కడకు వెళ్లి వచ్చాను. వారు ఇక్కడకు వచ్చి తెలంగాణ ప్రభుత్వం అధికారంలో ఉన్న హైదరాబాదులో ఏమి చేస్తారు? వారు వచ్చి అక్కడ కూర్చుని ధర్నాచేస్తే, మీలాంటి వారు, మాలాంటి వారు పోయి ఏదో మద్దతు ఇస్తారు, ఏదో నాలుగు మాటలు మాట్లాడతారు, అంతేకదా? వాళ్లందరినీ తిరుపతి రైల్వేస్టేషన్లలో కొంతమందిని, రేణిగుంట రైల్వేస్టేషన్‌లో మరికొంతమందిని బస్టాండుకు వెళ్లి బస్సులు ఎక్కుతుంటే బస్సుల్లో ఇంకొంతమందిని అరెస్ట్ చేశారు. అంత చేయవలసిన అవసరం ఏముంది? మనం తిరుమలకు చాలాసార్లు వెళతాము. వారు పరిశుభ్రంగా తిరుమలను పెడితే మనం కూడా గౌరవప్రదంగా దానిని ఆస్వాదిస్తాము. అసలు కార్మికులపట్ల, పేదలపట్ల, పేద ఉద్యోగులపట్ల ప్రభుత్వ వైఖరి చాలా పెద్దఎత్తున మారిందని అనిపిస్తోంది. ఇది చాలా బాధాకరమైనటువంటి విషయం.

డా.ఎం. గేయానంద్: అధ్యక్షా, నేడు విజయవాడలో వందలాదిమంది బి.సి.సబ్‌ప్లాన్ కోసం "ఛలో విజయవాడ" కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ప్రయివేటు రంగంలో రిజర్వేషన్ల అమలుకోసం "బి.సి.సబ్‌ప్లాన్ సాధన కమిటీ" అనే పేరుతో వందలాదిమంది జిల్లాల్లో అనేక పద్ధతులలో ఆర్గనైజ్ చేసి నేడు విజయవాడకు వస్తున్నారు. ఇది చాలా ముఖ్యమైన విషయం. నిజానికి ఈరోజు జనాభా నిష్పత్తి ప్రకారం వెనుకబడిన తరగతుల వారికి రిజర్వేషన్లు ఇవ్వాలనే ఒక పెద్ద వాయిస్ ఉంది. అదే విధంగా, జనాభా నిష్పత్తి ప్రకారం వారికి నిధుల్లో వాటా ఇవ్వాలి. ఇవి బడ్జెట్ సమావేశాలు. వాస్తవానికి బి.సి. సబ్‌ప్లాన్ గురించి ఉదయం నేను ప్రశ్న వేసినపుడు కూడా మంత్రిగారు పూర్తి సమాధానం ఇవ్వలేదు. 42 నుండి 52 శాతం వరకూ జనాభాలో బి.సి.లు ఉన్నారని వారు చెబుతున్నారు. వారి వాటా వారికివ్వాలని అడుగుతున్నప్పుడు దాని గురించి ప్రభుత్వం ప్రతిస్పందించాలి కదా సార్? కాబట్టి నేను వాయిదా తీర్మానం ప్రతిపాదన ఎందుకు చేస్తున్నానంటే, ఈసభలో బి.సి.సబ్‌ప్లాన్‌ను, ప్రయివేటు రంగంలో బి.సి.లకు రిజర్వేషన్ల అంశాన్ని టేకప్ చేసి మనమంతా చర్చించవలసిన అవసరముంది. ఇది చాలా ముఖ్యమైన అంశం.

మిస్టర్ ఛైర్మన్: బడ్జెట్ ప్రసంగంలో ఎలాగూ వస్తుంది కదా?

డా.ఎం. గేయానంద్: సార్, ఆ అంశానికి ప్రత్యేకంగా మరొక అవకాశం ఇచ్చి దానిపై చర్చను చేపట్టండి.

MR.CHAIRMAN: Come under a different Rule - 70 or 311.

## 4.ప్రత్యేక ప్రస్తావన:

శ్రీ మేకా శేషుబాబు(స్థానిక సంస్థలు – పశ్చిమ గోదావరి): అధ్యక్షా, చేనేత కులవృత్తులలో ఉండే వారికి సంబంధించి గత ప్రభుత్వాలు వారందరికీ కూడా హెల్త్‌కార్డులను జారీచేయడం జరిగింది. కానీ, గత రెండు సంవత్సరాల నుంచి చేనేత కులవృత్తులలో ఉండే వారందరికీ కూడా హెల్త్‌కార్డులను మంజూరుచేయడం లేదు. గతంలో ఆ కార్మికులంతా కూడా హెల్త్‌కార్డుల ద్వారా వైద్యం చేయించుకుని మందులు తీసుకునే పరిస్థితి ఉండేది. గతంలో ప్రతి ఒక్కరి నుంచి కూడా రూ. 100 లు కట్టించుకోవడం జరిగింది. వీరికి హెల్త్‌కార్డులు ఎందుకు జారీచేయడం లేదు, ఎందుకు నిలుపుదల చేయడం జరిగింది? ప్రభుత్వం ఆలోచించి చేనేత కార్మికులకు హెల్త్‌కార్డులు ఇప్పించి వారి ఆరోగ్యం పట్ల శ్రద్ధచూపాలని నేను తమరిద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. చాలామంది చేనేత కార్మికులు కులవృత్తి మీద ఆధారపడి వైద్యం చేయించుకోలేక అనేక రకాల ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. వారికి హెల్త్‌కార్డులు ఉన్నట్లయితే వారు వైద్యం చేయించుకుని ఆరోగ్యంగా ఉండడానికి అవకాశముంటుందని నేను తమరిద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

(స్పెషల్ మెన్షన్‌ను సమర్పించడమైనది.)

మిస్టర్ ఛైర్మన్: బాలసుబ్రహ్మణ్యం గారూ, డా. ఎం.వి.రావు గారు మన శాసనపరిషత్తులో సభ్యునిగా ఉండేవారు. ఆయన కాలం చేశారు. ఆయనకు ఇపుడు సంతాప తీర్మానం చేద్దాము.

## 5.సంతాప తీర్మానం:

"ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనపరిషత్తు మాజీ సభ్యులు డాక్టర్ ఎం.వి.రావు గారి మృతి పట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తంచేస్తూ శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నది."

డాక్టర్ ఎం.వి.రావు గారు పశ్చిమగోదావరి జిల్లా నర్సాపురంలో 1928 జూన్ 12న జన్మించారు. వీరు 1971-81 మధ్య "ఆల్ ఇండియా వీట్ ఇంప్రూవ్‌మెంట్ ప్రాజెక్ట్" లో, 1981-86 మధ్య "భారత వ్యవసాయ పరిశోధన మండలి" డెప్యూటి డైరక్టర్ జనరల్‌గా, 1986-89 మధ్య "ప్రధానమంత్రి నూనెగింజల మిషన్" మొదటి డైరక్టర్‌గా, 1989-90 మధ్య "ప్రపంచ బ్యాంక్ అగ్రికల్చర్ ఎక్స్‌పర్ట్"గా, 1991-97 మధ్య "ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం" వైస్ ఛాన్సలర్‌గా పనిచేశారు. ఆంధ్రప్రదేశ్ శాసనమండలికి 2007వ సంవత్సరంలో గవర్నర్ నామినేట్ చేశారు. 1999 సంవత్సరంలో భారత ప్రభుత్వం రావుగారిని పద్మశ్రీ పురస్కారంతో సత్కరించింది. ఆయనకి నార్మన్ బోర్లాగ్ అవార్డ్ దక్కింది.

వీరు 88 సంవత్సరాల వయస్సులో హైదరాబాదులో మరణించారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ రెండు నిమిషాల పాటు మౌనం పాటిద్దాము.

(సభ రెండు నిమిషాల పాటు మౌనం పాటించింది.)

Now, item No.III. All the papers listed in the Agenda are deemed to have been laid on the Table of the House.

## 6.PAPERS LAID ON THE TABLE:

1. A copy in each of the 6th Annual Report of the Andhra Pradesh Gas Infrastructure Corporation (P) Limited, for the Year 2014-15, as required under Section 394(2) of the Companies Act, 2013.

2. A copy of the Annual Accounts of the Andhra Pradesh Scheduled Castes Co-operative Finance Corporation Limited, for the Years from 2008-09 to 2013-14 and 2014-15 (from 01.04.2014 to 01.06.2014) as required under Bye-Law No.39(f) of the Andhra Pradesh Scheduled Castes Co-operative Finance Corporation Limited, along with reasons for delay.

Now, discussion on Budget.

## 7. 2016–17 సంవత్సరానికి వార్షిక ఆదాయ–వ్యయ పట్టిక (బడ్జెట్) పై చర్చ :

శ్రీ బి.చంగల్‌రాయుడు: అధ్యక్షా, 2016-17వ ఆర్థిక సంవత్సరం బడ్జెట్ మీద మాట్లాడే అవకాశం కల్పించినందుకు తమరికి నా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

మ. 1.00

బాగా పెద్దగా తీసుకువచ్చినటువంటి బడ్జెట్. వాల్యూమ్స్ అన్నీ సబ్మిట్ చేశారని నిన్న చాలా దినపత్రికలు సంపాదకీయం కూడా వ్రాయడం జరిగింది. ఏదేమైనప్పటికీ కూడా రూ.1,35,689 కోట్లతో

ప్రవేశ పెట్టిన ఈ బడ్జెట్‌ను సభ దృష్టికి తీసుకురావడం చాలా మంచిది. దాంట్లో లోతుకు వెళ్ళి కొన్ని విషయాలు సభ దృష్టికి తీసుకువస్తాను. మొత్తం జి.యస్.డి.పి రూ.6,83,249 కోట్లు, అంటే గత సంవత్సరంకన్నా సుమారు 13.2 శాతం ఎక్కువగా చూపించి బడ్జెట్ అంచనాలు ఇవ్వడం జరిగింది. ఇందులో 2015-16 సంవత్సరం రివైజ్డ్ ఎస్టిమేషన్స్‌ను కూడా ప్రజెంట్ చేయడం జరిగింది. సాధారణంగా బడ్జెట్ అంటే బడ్జెట్ అంచనాలు, గత సంవత్సరం బడ్జెట్ రివైజ్డ్ ఎస్టిమేషన్స్, యాక్చువల్స్ ఈ మూడు ప్రజెంట్ చేస్తారు. గత సంవత్సరంకానీ, ఈ సంవత్సరంకానీ యాక్చువల్స్ ప్రజెంట్ చేయలేదు. దీనిని గౌరవ సభ్యులంతా గుర్తించే ఉంటారు. ఈ యాక్చువల్స్‌ను కూడా రిలీజ్ చేయాల్సిందిగా మీద్వారా ప్రభుత్వాన్ని కోరుకుంటున్నాను. ఈమధ్య బీహార్, మధ్యప్రదేశ్, రాజస్థాన్ రాష్ట్రాలతోపాటు పార్లమెంట్‌లోని బడ్జెట్‌లను పరిశీలిస్తే వాటన్నింటిలో కూడా యాక్చువల్స్ ఇచ్చారు.

శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యం: బడ్జెట్ ఇన్ బ్రీఫ్‌లో యాక్చువల్స్ ఇచ్చారు.

శ్రీ బి.చంగల్ రాయుడు: అందులో కూడా కొన్ని ప్రభుత్వశాఖల యాక్చువల్స్ మాత్రమే ఇచ్చారు. అన్నీ ఇస్తే బాగుంటుంది. బడ్జెట్‌తోపాటు సోషియో ఎకనామిక్ రిపోర్టులో కూడా 2015-16 నాటికి మొత్తం ఈ రాష్ట్ర అప్పులు రూ.1,75,115 కోట్లు. 2014-15 ఆర్థిక సంవత్సరంలో రూ.1,56,472కోట్లు. గత సంవత్సరమే మనం దాదాపు రూ.15000 కోట్ల వరకూ అప్పు చేయడం, రూ.9,475 కోట్లు వడ్డీలు కట్టడం జరిగింది. ఈ సంవత్సరం రూ.12,500 కోట్ల వరకూ అప్పులు కట్టడానికి ప్రొవిజన్ పెట్టారు. అంతేగాక రాబడి, మొత్తం ఆదాయం, మేజర్ ఎక్స్‌పోజర్స్ ఇచ్చారు. శాఖలవారీగా కేటాయింపులు ఇచ్చి 58 పేజీల బడ్జెట్‌ను రెండున్నరగంటల పాటు మాట్లాడితే అర తావులో బడ్జెట్ అంచనాలు, రివైజ్డ్ అంచనాలతో ఒక పేపర్‌లో ఇస్తూ ఇది మనమీద ఆధారపడే బడ్జెట్ కాదు, కేంద్రం మీద ఆధారపడే బడ్జెట్ అని చెప్పడం జరిగింది. మొత్తంమీద ఈసారి దేశంమీద ఆధారపడే ఈ బడ్జెట్‌లో ముఖ్యమైన యాస్పెక్ట్‌ను మీ దృష్టికి తీసుకువస్తాను.

కూడు, గూడు, గుడ్డ, విద్య, వైద్యం, పెన్షన్‌లు, పంచాయతీరాజ్ ఇవన్నీ ఆంధ్రప్రదేశ్‌కు పరిమితమైందా? లేక అమరావతి చుట్టూ తిరిగిందా అనే అనుమానం కలిగే విధంగా ఈ బడ్జెట్ ప్రజంటేషన్ జరిగింది. ఈ బడ్జెట్ లోతుకు వెళ్తే అన్ని వివరాలు బయటికి వస్తాయి. అధ్యక్షా, మొట్టమొదటిసారి కూడు గురించి మాట్లాడతాను. బియ్యానికి సంబంధించిన విషయాన్ని మీముందు పెట్టే ప్రయత్నం చేస్తాను. పి.డి.యస్ వరకైతే ఈ బడ్జెట్ అంచనాలలో రూ.2702.2 కోట్లు కేటాయించడం జరిగింది. బియ్యమంటే మొట్టమొదటిసారిగా స్వర్గీయ ఎన్.టి.రామారావుగారు 'అన్నవరం', కేజికి రెండు రూపాయల బియ్యం స్లోగన్‌తో అధికారంలోకి రావడం, వస్తూనే కిలో రెండు రూపాయలకే బియ్యాన్ని ఇవ్వడం జరిగింది. ఈ రాష్ట్రంలో లాంచ్ చేసింది కూడా స్వర్గీయ ఎన్.టి.రామారావుగారే.

(ఈ సందర్భంలో గౌరవ డెప్యూటి ఛైర్మన్ శ్రీ వెంకట సతీష్ కుమార్ రెడ్డి సింగారెడ్డి గారు అధ్యక్షస్థానం వహించారు.)

వారి తర్వాత 1989 నుండి 1992 మధ్యలో కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి వచ్చిన పిదప దానిని మాడిఫైచేసి రూ.3.50 వరకు బియ్యమివ్వడం జరిగింది. కానీ చివరి పీరియడ్‌లో విజయభాస్కర్‌రెడ్డిగారు రూ.1.90కే కిలో బియ్యాన్ని ఈ రాష్ట్ర ప్రజలకు ఇచ్చారు. ఆ తరువాత జరిగిన ఎన్నికల్లో స్వర్గీయ ఎన్.టి.రామారావుగారే మళ్ళీ గెలిచి ముఖ్యమంత్రి అయ్యి రూ.2.00 కిలో బియ్యం కాన్సెప్ట్‌ను

తీసుకురావడం జరిగింది. తరువాత మారిన పరిస్థితుల దృష్ట్యా చంద్రబాబునాయుడుగారు ముఖ్యమంత్రికావడం రూ.5.25కి కిలో బియ్యాన్ని పంపిణీ చేయడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం యాభై పైసలకన్నా ఎక్కువ సబ్సిడీ ఇచ్చే పరిస్థితిలో లేదని అంటూ, కేంద్రం రూ.5.65కి బియ్యమిస్తే ఇక్కడ రూ.5.25కి బియ్యమివ్వడం జరిగింది. 2004వ సంవత్సరంలో కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత డా.వై.యస్.రాజశేఖర్‌రెడ్డిగారు నాయకత్వం వహించిన సందర్భంలో 2007-08వ సంవత్సరంలో రూ.2.00కే కేజీ బియ్యం ఇవ్వడం జరిగింది. 2012వ సంవత్సరంలో శ్రీ ఎన్. కిరణ్‌కుమార్‌రెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు రూపాయికే కిలో బియ్యం ఇవ్వడం జరిగింది. ఇదీ బియ్యం చరిత్ర.

స్వర్గీయ ఎన్.టి.రామారావుగారి నేతృత్వంలోని ప్రభుత్వంలో నాదెండ్ల భాస్కరరావుగారు ఆర్థికమంత్రిగా ఉన్నప్పుడు రాష్ట్ర బడ్జెట్‌లో రూ.97 కోట్లు బియ్యానికి కేటాయించడం జరిగింది. ఇప్పుడే శ్రీనివాస్‌రెడ్డిగారు చెప్పినట్లు టి.టి.డి బడ్జెట్టే రూ.3000 కోట్లు దాటింది. అధ్యక్షా, ఆనాడు కేంద్రప్రభుత్వ సహకారంలేదు. రాష్ట్రమే భరించింది. ఈరోజు నేషనల్ ఫుడ్ సెక్యూరిటీ యాక్ట్ కింద కేంద్రప్రభుత్వం రూ.3.00కు కేజీ బియ్యాన్ని, రూ.3.00కి కేజీ గోధుమలు, రూ.1.00కి కేజీ చిరుధాన్యాలు ఇస్తున్నారు. కేంద్రం నుంచి దాదాపు రెండు లక్షల కోట్ల రూపాయలు బియ్యం మీద సబ్సిడీగా ఖర్చుపెడ్తున్నారు. MGNREGS పథకం ప్రవేశపెట్టి 10 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా ఈ మధ్య ప్రతిపక్షనాయకులు మల్లిఖార్జునఖర్గేగారు అనంతపురంకి వచ్చినపుడు ఒక మాట చెప్తూ రెండు లక్షల రూపాయలు కేంద్రమిస్తోందని, ఏ రాష్ట్రానికి ఆ రాష్ట్రం అమలుచేస్తున్న అమ్మ, అన్న, దీదీ, అమృతహస్తం వంటి పథకాలకు కేంద్రం వారు నిధులిస్తున్నారు. దీంట్లో ఏమీ అనుమానంలేదు. అయితే ఈ పథకాలు అందరికీ వర్తింప చేయగలుగుతున్నామా అనే అనుమానం కలుగుతోంది. ఇటీవల గ్రామాలకు వెళ్తే నాకు తారసపడిన సంఘటనను సభ దృష్టికి తీసుకువస్తున్నాను. నాలుగు కోట్ల ప్రజానీకానికి ఎంటైర్ నాలుగుకోట్ల యూనిట్స్ కోటి ముప్పై ఆరు లక్షలమంది కార్డుదారులందరికీ బియ్యమిస్తున్నాం. ఎలా ఇస్తున్నాం? రెండు, మూడు పద్ధతులు తీసుకువచ్చారు. పాతపద్ధతికి గట్టిగా పదునుపెట్టి దానిని తగ్గించి 2015-16వ సంవత్సరంలో పి.డి.ఎస్ పద్ధతిని కంప్యూటరైజేషన్ చేశారు.

1.10pm

బియ్యాన్ని ఆధార్‌కార్డుతో అనుసంధానం చేసినందువల్ల 30 లక్షల యూనిట్లు బయటకు నెట్టి వేయబడినాయి. దానిలో ఎవరినీ తప్పు పట్టవలసిన అవసరం లేదు. తరువాత ఇ-పాస్ సిస్టమ్ వచ్చింది. దీనివల్ల వేలిముద్ర లేదని, ఐరిస్ లేదని బియ్యం ఇవ్వడం లేదు. ప్రభుత్వమేమో మేము వి.ఆర్.ఓలకు అప్పజెప్పాము తీసుకోండి అంటుంది. ఇన్నీ చేస్తే, 17 శాతం మంది డిసెంబర్, జనవరి, ఫిబ్రవరి నెలలో బియ్యం తీసుకోలేదు. వి.ఆర్.ఓ కి ఆథరైజేషన్ రాలేదని, బియ్యం ఇవ్వడం లేదని పదిమంది పదిరకాల కారణాలు చెబుతున్నారు. ప్రతిరోజు ఉదయం, మధ్యాహ్నం తిరిగి తిరిగి వాళ్లు అలసి పోయారు. ఏనెలకానెల లెక్కలు వేస్తున్నారు. పింఛను విషయంలో మాత్రం పింఛను దారు మూడు నెలలు వెళ్లకపోయినా వారికి మూడునెలలది కలిపి ఒకేసారి ఇస్తారు. బియ్యం మాత్రం నెలలో 15 వ తారీఖు లోపు తీసుకోకపోతే వచ్చేనెలలో ఆ బియ్యం ఇవ్వరు. గత మూడు నెలల నుంచి బియ్యం ఇవ్వకపోవడం వల్ల పేదవారికి తిండి దొరకడం లేదు. నేను ఇక్కడ ఒక చిన్న సలహా ప్రభుత్వానికి ఇస్తున్నాను. పెన్షన్లు ఎలాగైతే ఒకనెలలో తీసుకోకపోయినా తదుపరి నెలలో కలిపి ఇస్తున్నారో అదేవిధంగా బియ్యం ఇవ్వాలని కోరుతున్నాను.

రెండోది ఈ రాష్ట్రంలో 11 లక్షల మందికి ఎ.ఎ.వై కార్డులు ఉన్నాయి. వారికి 35 కేజీల బియ్యం వస్తున్నాయి. ఈరోజు ఆ కార్డులు 9,75,000కు కుదించబడ్డాయి. ఇవన్నీ కేంద్రప్రభుత్వం ఇచ్చే బియ్యం. ఆ కార్డులను రాష్ట్రప్రభుత్వం కుదించవలసిన అవసరం ఏముంది? తరువాత ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్. సంచార జీవులైన గిరిజనులకు బియ్యం గ్యారెంటీ ఇవ్వగలిగితే ఖచ్చితంగా వారు అక్కడే నిలబడి చూసుకుంటారు. మనం యాక్ట్ 1(19), 2013 ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ తీసుకువచ్చినపుడు గిరిజనులందరికీ 35 కేజీల బియ్యాన్ని ఇవ్వడం జరిగింది. గిరిజనులకు ఇచ్చే బియ్యంలో ఇప్పుడు 10 శాతం తగ్గించారు. వాళ్లకు ఇప్పుడు 5 కేజీలే వస్తున్నాయి. సబ్‌ప్లాన్ లో పెట్టినట్లుగా నవంబర్, డిసెంబర్, జనవరి, ఫిబ్రవరి నుంచి వారికి 35 కేజీల బియ్యం ఇవ్వడం లేదు. దానిని రెస్టోర్ చేయవలసిందిగా ఈ ప్రభుత్వానికి మీ ద్వారా గుర్తు చేస్తున్నాను. కొత్త రేషన్ కార్డులు. మొన్న జన్మభూమిలో కొన్ని రేషన్ కార్డులు ఇచ్చారు. దానిలో ఏమాత్రం అనుమానం లేదు. కొంతమంది జన్మభూమిలో అప్లై చేసుకున్నా వాళ్లకు కార్డులు రాలేదు. ఈరోజు వరకు దాదాపు 6 లక్షల కార్డులు మీకోసం పోర్టల్‌లో అప్లై చేయబడినా ఇంకా ఇవ్వలేదు. ఎదురు చూస్తున్నారు కూడా. దీనికి కూడా జన్మభూమి కమిటీయే కారణం. దీనిలో కావాల్సినటువంటి వారిని సెలక్ట్ చేసుకుని, మిగతావాళ్లందరూ రిజెక్ట్ చేయబడుతున్నారు. ప్రభుత్వంలో ఉన్నప్పుడు మనం అందరి వాళ్లుగా ఉండాలి కానీ, కొందరి వాళ్లుగా ఉండి కొందరికే సహాయపడే విషయాన్ని......

శ్రీ అంగర రామమోహన్: అవన్నీ మీ దగ్గర నేర్చుకున్నవే...

శ్రీ బి. చంగల్ రాయుడు: నన్ను చెప్పనివ్వండి రామమోహన్ గారు. నాది అయిపోయాక మీరు మాట్లాడుదురు. మీరిచ్చిన పుస్తకంలో నుంచే నేను ఇవన్నీ రాశాను. జన్మభూమి కమిటీకి వచ్చిన అర్జీలను పరిశీలించి నేను ఇవన్నీ రాశాను. అంతేతప్ప ఇందులో నా సొంత కవిత్వం ఏమి లేదు. ఈ జన్మభూమి కమిటీ అక్కడా, ఇక్కడా అని కాదు. "అందులేదు, ఇందులేదని సందేహం వలదు. ఎందెందు వెతికినా అందందే కలదు ఈ జన్మభూమి కమిటి". వాటి పనులు అవి చేసుకుంటూ పోతున్నాయి.

ఇక డీలర్ల విషయానికి వస్తే, 450 కార్డులు మినిమమ్ ఉంటే వాళ్లకు కేజీ బియ్యాన్ని 20 పైసలకు ఇస్తారు. ఈ మధ్య జిల్లాస్థాయి మీటింగు జరిగితే, ఇన్ని రోజులు తిన్నారు గదా ఇక సర్వీసు చేయండి అన్నారు. అందరం కలిసి సర్వీసు చేద్దామంటున్నారు వాళ్లు. నెలకు వచ్చేది రూ. 1200/-లు. ముగ్గురు మనుషులు పనిచేయాలి. గోదాం దగ్గర ఒకళ్లు, గోతంలో నుంచి తీసి పోయడానికి వే-బ్రిడ్జి దగ్గర ఒకళ్లు, లెక్క చేసి తీసుకోడానికి ఒకళ్లు. దీనిని ఒకసారి పరిశీలించవలసిందిగా కోరుతున్నాను. చంద్రన్న కానుకలు మాత్రం కార్డుదారులందరికీ ఇచ్చేయమన్నారు. దానికి ఇ-పాస్ అవసరం లేదు. కానీ, సంబంధిత మనుషులే డీలర్ల దగ్గరకు వెళ్లినా కూడా వారికి బియ్యం ఇవ్వడానికి నిరాకరిస్తున్నారు. అందవలసిన బియ్య అందకుండా, తప్పు దారి పట్టించి, నోటికాడి కూడు పడగొట్టే పరిస్థితి ఈ ఇ-పాస్ విధానం ద్వారా వచ్చింది. నిన్న మీరు ఇసుక విధానాన్ని రద్దు చేశారు. త్వరలో రద్దయ్యేదానిలో ఈ ఇ-పాస్ విధానం ఉంటుందని నేను అనుకుంటున్నాను. మనమందరం ఇక్కడ ఇసుక వల్ల చాలా చెడ్డపేరు వస్తుంది, ఇసుకలో కూరుకు పోకండి అని చెప్పాము. అయినా కూడా ఒకటిన్నర సంవత్సరం పాటు 25 జీఓలు ఇచ్చి, ఆఖరుకి రాత్రికి రాత్రి దానిని కొట్టివేశారు. చాలా సంతోషం. I am appreciating you.

ఇక, గూడు విషయానికి వస్తే, ఇప్పుడు కొత్తగా పెట్టిన పథకం పేరు ఎన్.టి.ఆర్. గృహ నిర్మాణ పథకం. రూ. 1153.88 కోట్లు మంజూరు అయ్యాయి. దీనిని 1993-94 వ సంవత్సరంలో వీకర్ సెక్షన్ హౌసింగ్ ప్రోగ్రామ్‌లో లాంచింగ్ చేశారు. మీరు ఇచ్చిన సోషియో ఎకనమిక్ స్టడీస్ బుక్‌ని చదివితేనే ఈ

సమాచారం అంతా వచ్చింది. దాదాపు 66 లక్షల ఇళ్లు ఇచ్చారు. దానిలో 60 లక్షలు రూరల్ ఏరియాలోనూ, 6 లక్షలు అర్బన్ ఏరియాలోనూ కట్టించినట్లు దానిలో సమాచారం ఇవ్వబడింది. అంటే 60,02,439 ఇళ్లు రూరల్ ప్రాంతంలోనూ మరియు 5,74,114 ఇళ్లు అర్బన్ ప్రాంతంలోనూ, మొత్తం కలిపి 65,76,553 ఇళ్లు. తరువాత 2014 మార్చి నుంచి 2014 జూన్ 2 వరకు రూ.200 కోట్లు ఆ పీరియడ్‌లో యమ్ బుక్ లు చేసి పంపిన వాటికి బిల్లులు ఇవ్వలేదు. దాని గురించి ఫర్‌దర్‌గా చేప్పేవి చెబుతాను. ఈ 66 లక్షలలో.....

మిస్టర్ డెప్యూటి ఛైర్మన్ః చంగల్ రాయుడు గారూ మీకిచ్చిన సమయం 20 నిమిషాలు అయిపోయింది. You can not speak elaborately. మీరు గంటలు గంటలు మాట్లాడతానంటే సభలో కుదరదు. You should be very specific and you should complete within the specified time. 20 నిముషాలు అయింది. ఇంకా ఐదు పది నిముషాలైతే సరే. మీరు ప్రారంభంలోనే ఉంటే.....

శ్రీ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు ః సమయం ఎవరెవరికి ఎంతిచ్చారు, ఏ పార్టీకి ఎంతిచ్చారో చెబితే దానిని బట్టి అడ్జస్ట్‌మెంట్.....

మిస్టర్ డెప్యూటీ ఛైర్మన్ః ఛైర్మన్ గారు సభ్యులకు ఇచ్చిన సమయం, శ్రీ బి. చంగల్‌రాయుడు గారికి 20 నిముషాలు. శ్రీ వి.వి.వి. చౌదరి గారికి 10 నిముషాలు. శ్రీ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు గారికి 20 నిముషాలు. శ్రీ మహ్మద్ అహ్మద్ షరీఫ్ గారికి 10 నిముషాలు. శ్రీ పి.జె. చంద్రశేఖర రావు గారికి 20 నిముషాలు. శ్రీ శ్రీనివాసులు 10 నిముషాలు. శ్రీ సోము వీర్రాజు గారికి 20 నిముషాలు. శ్రీ ఎం. వి. యస్. శర్మ గారికి 20 నిముషాలు. టి.డి. జనార్ధన్ గారికి 10 నిముషాలు. శ్రీ జి. శ్రీనివాసులు నాయుడు గారికి 20 నిముషాలు. This is the time allotted by the Chairman.

శ్రీ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లుః అధ్యక్షా, 5,10 నిముషాలు అంటే బడ్జెట్ మీద ఏ విధంగా మాట్లాడడం జరుగుతుంది.

శ్రీ పిల్లి సుభాష్ చంద్రబోస్ః శ్రీ దాడి వీరభద్రరావు అపోజిషన్‌లో ఉన్నప్పుడు ఇక్కడ 3 గంటలు చర్చ జరిగింది. అప్పుడు ఇక్కడ మీరు కూడా ఉన్నారు.

మిస్టర్ డెప్యూటీ ఛైర్మన్ః ఇప్పుడు మీ పార్టీ తరఫున శ్రీ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు గారికి ఇచ్చాను. మీకు ఎంత టైమ్ కావాలి చంగల్ రాయుడు గారూ...

శ్రీ బి. చంగల్ రాయుడు ః అధ్యక్షా, నాకు 2 గంటల సమయం కావాలి.

MR. DEPUTY CHAIRMAN: So, You want two hours time. Then, what about the other Members.

శ్రీ బి. చంగల్ రాయుడు ః అధ్యక్షా, బడ్జెటుపైన నాలుగు రోజులు చర్చించాలని అజెండాలో పెట్టారు.

MR. DEPUTY CHAIRMAN: You tell me how much time do you want? You want two hours time then what about other Members. Then it should be discussed in the BAC.

శ్రీ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు ః అసలు బి.ఏ.సీ లో ఈ చర్చ ఎక్కడ వచ్చిందండీ?

శ్రీ బి. చంగల్ రాయుడు ః అధ్యక్షా, ఈ రోజు అజెండా చూడండి.

మిస్టర్ డెప్యూటీ ఛైర్మన్ః   ఒక రోజు అంటే 11 గంటలకు ప్రశ్నోత్తరాల సమయం అయిపోతుంది. టీ బ్రేక్ వస్తుంది.  11.30 తరువాత  మనకు మూడు న్నర గంటలు వర్కింగ్ సెషన్.  ఒకరోజు అంటే మూడున్నర గంటలు.   In that, we have to divide the time to other Members.

శ్రీ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లుః  అధ్యక్షా, రోజుకి మూడున్నర గంటలు అంటే నాలుగు రోజులకు కలిపి 14 గంటలు.  ఆ 14 గంటలను సభ్యులకింత అని విభజించండి.

మ.1.20

మిస్టర్ డెప్యూటీ ఛైర్మన్ :   శ్రీ బి. చంగల్ రాయుడు గారు కొనసాగించండి.

SRI B. CHANGAL RAYUDU:  Thank you Sir.  I will try to convince the Chair. సార్, క్రికెట్ ఆడేటప్పుడు కొంచెం వెనక్కి వెళ్ళి బాల్ వేస్తే అది స్పీడుగా వస్తుంది.  అలాగే, మనం ఎక్కడైనా ఒకసారి గత చరిత్రను పరిశీలించినట్లయితే, వీటి లాంచింగ్ ఎప్పుడు జరిగింది, వాటి వివరాలను తమ ముందు ఉంచుతాను.  తెలుగుదేశం ప్రభుత్వం కూడా పేదవారికోసం 1995-2004 సంవత్సరముల మధ్య దాదాపు 18 లక్షల గృహాలను నిర్మించింది.  సార్, ఇవన్నీ గత రికార్డులో. కాంగ్రెస్ ప్రభుత్వం సుమారు 45 లక్షల ఇళ్ళను నిర్మించింది.  ఒక్క సంవత్సరంలో అంటే, 2007-08వ సంవత్సరంలోనే దాదాపు 11 లక్షల గృహాలను కట్టించింది.  ప్రస్తుత ప్రభుత్వ హయాములో ఆ ఇళ్ళ సంఖ్య మరింత పెరగవలసి ఉంది.

శ్రీమతి పమిడి శమంతకమణి :  (మైకు లేదు)  మొత్తం ఇళ్ళన్నీ మీరే కట్టించారా, మేము కట్టించలేదా...

శ్రీ బి. చంగల్ రాయుడు :  అమ్మా మీకు ఏదైనా డౌట్ ఉంటే ఈ పుస్తకం చూడండి.  మధ్యలో నన్ను డిస్టర్బ్ చేయవద్దు.  ప్రస్తుతం గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఇచ్చిన స్కీములో దాదాపు 2 లక్షల ఇళ్ళకు రూ.10,623 కోట్ల బడ్జెట్ ప్రొవిజన్‌ను గ్రాంట్ల రూపంలో, ఇతర పథకాల రూపంలో చూపించారు.  ఇవన్నీ దాదాపు 59 పట్టణాలలో 109 పథకాల ద్వారా మనకు వస్తున్నాయి.  మన బడ్జెట్ ప్రొవిజన్ దాదాపు రూ.1153 కోట్లు.  ఈ రెండు లక్షల ఇళ్ళు పూర్తి కావాలంటే, దాదాపు రూ.5,500కోట్లు కావాలి.  మనం ఇచ్చింది కేవలం రూ.1153 కోట్లు మాత్రమే.  వీటి ద్వారా చూసినట్లయితే, ఈ గృహాలన్నీ పూర్తి చేయాలంటే, ఇంకా రూ.4,400 కోట్లు కావలసి ఉంటుంది.  కాబట్టి, మనం ఎంత తూగగలుగుతామో, అంత లెక్క చెపితే ఏమవుతుంది?  తెలంగాణ ప్రభుత్వం జిల్లాకు రూ.500 కోట్ల చొప్పున డబుల్ బెడ్ రూం ఇళ్ళను కట్టించి ఇచ్చింది, సరిపోయింది. మనం కూడా ఎంత ఇవ్వగలమో చెపితే తప్పేంటి, లేకపోతే అసలు ఎందుకు చెప్పుకోవడం?

అధ్యక్షా, ఒకసారి గత రికార్డులను పరిశీలించినట్లయితే, అన్ని ప్రాంతాలలోని మండలాలను ఒకటి, రెండు, మూడు ఫేజులుగా విభజించి, అందరికీ గృహాలను కాంగ్రెస్ పార్టీ పేరుతో నిర్మించి ఇవ్వడం జరిగింది.  ఈ ప్రభుత్వం కూడా ఆ విధంగా నిర్మించి ఇస్తే బావుంటుంది, తద్వారా మీకు కూడా మంచి పేరు వస్తుంది.  అర్హులైన పేదవారందరికీ గత ప్రభుత్వాలకంటే ఎక్కువగా ఇళ్ళు కట్టించి ఇవ్వవలసిందిగా తమ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. అంతేగాకుండా, ఇంకా అదనంగా 30 లక్షల గృహాలను ఈ

ప్రభుత్వం కట్టించవలసి ఉంది. 2039వ సంవత్సరానికి ఈ ఇళ్ళన్నింటినీ కట్టించే ప్రయత్నం చేస్తామని చెప్పారు. అధ్యక్షా, ఈ ప్రభుత్వ ప్లాన్ చాలా పెద్దది. ప్రజలు ఈ ప్రభుత్వానికి మద్దతు ఇచ్చినంతకాలం 2050వ సంవత్సరం వరకు అయినా సరే, మీరు అధికారంలో ఉండాలి, దానికి మేము ఏమీ కాదనము.

ఈ మధ్యకాలంలో 2014-15, 2015-16 సంవత్సరాల కాలంలో దాదాపు 79,623 గృహాలను నిర్మించామని ఈ ప్రభుత్వం లెక్కలు చెప్పింది. కానీ, ఒక్క ఇల్లును కూడా ప్రభుత్వం ఇంతవరకూ మంజూరు చేయలేదు. కేంద్ర ప్రభుత్వం కొన్ని పథకాల ద్వారా ఇచ్చిన నిధులతో ఈ ప్రభుత్వం పాత బిల్లులలో కొన్నింటిని సర్దుబాటు చేసింది. దానికి నేను కాదనడం లేదు. కనీసం నాలుగు లక్షల ఇళ్ళు కడితే, కనీసం రూ.79,000 అన్నా వచ్చాయి, చాలా సంతోషం. ఈ విధంగా, ఇప్పుడు మళ్ళీ ప్రాసెస్ చేశారు. గతంలో ఇళ్ళను వేసుకున్న వారిలో శ్లాబ్ వరకు వేసిన వారికి మొదటి ప్రయారిటీగా, రూఫ్ లెవెల్ సెకండ్ ప్రయారిటీ, బేస్‌మెంట్ వేసిన వారికి థర్డ్ ప్రయారిటీగా ఇచ్చారు. వీటిని ఆరు నెలలలోపు పూర్తి చేసుకునే వారు ఎంతమంది ఉన్నారని సర్వే చేయిస్తే, దాదాపు 1,35,000 ఇళ్ళు వచ్చాయి. మిగిలిన వారికి డబ్బులు ఇవ్వాలంటే, అర్బన్‌లో కేంద్రం ఆల్‌రెడీ ఇళ్ళు ఇచ్చేసింది కాబట్టి, మహా అయితే రూరల్‌లో సుమారు 50,000 ఇళ్ళ వరకు ఇస్తుంది. దీనిని ఏదో ఒక విధంగా యాక్సెప్ట్ చేసి, పాత ఇళ్ళను పాత రేటుకే ఇచ్చేలా తగిన చర్యలు తీసుకుంటే బావుంటుందని తమ ద్వారా ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను. నేను క్రొత్త రేటు ఇవ్వమని చెప్పడం లేదు. ఓసి, బిసి కేటగిరీలకు రూ.70,000 చొప్పున, ఎస్సీలకు రూ.1,00,000, ఎస్టీలకు 1,05,000లు ఇచ్చినట్లయితే, వారు ఆ డబ్బులతో గతంలో నిర్మించి వదిలేసిన గృహాలను మరికొంత అయినా కట్టుకుని పూర్తి చేసుకోవడానికి అవకాశం ఉంటుంది. నూతన గృహాలను మీరు తరువాత అయినా ఇద్దురు గాని కానీ, ముందు పాత బకాయిలను తీర్చినట్లయితే, నిరుపేదలను ఆదుకున్నవారు అవుతారు. ఎందుకంటే, ప్రస్తుతం వారందరూ పలు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు కావున ప్రభుత్వం తక్షణమే వారిని ఆదుకోవాలని తమ ద్వారా కోరుతున్నాను. అయితే, ప్రభుత్వం కొన్ని కండీషన్లు పెట్టి ఇస్తామని అంటున్నారు.

ఇందుకోసం జన్మభూమి కార్యక్రమం పెడితే, అందులో చాలా దరఖాస్తులు వచ్చాయి. ఎం.ఆర్.ఓ. దగ్గర కొన్ని రిప్రజెంటేషన్లు వచ్చాయి. ఈ మధ్య హౌసింగ్ డిపార్టుమెంటు ఎంక్వైరీ చేస్తే దాదాపు 12 లక్షల ఇళ్ళకు అర్జీలు వచ్చాయి. అఫ్‌కోర్స్ వాటిల్లో కొన్ని డూప్లికేషన్లు కూడా ఉండవచ్చు. కానీ, తప్పనిసరిగా దాదాపు 10 లక్షల ఇళ్ళ వరకూ డిమాండ్ ఉంది. వాటన్నింటిని దృష్టిలో పెట్టుకుని అవి టేకప్ చేయవలసిందిగా తమ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

అధ్యక్షా, ఈ ప్రభుత్వం గతంలో ఇళ్ళు కట్టించిన విధంగా కాకుండా, క్రొత్త పద్ధతిలో ఇళ్ళను నిర్మించేందుకు ఒక క్రొత్త కార్యక్రమం చేపట్టారు. క్రొత్త టెక్నిక్ ఏమిటంటే, కొరియా నుంచి కొయ్యలు, చైనా నుంచి బండలు, సింగపూరు నుంచి శ్లాబ్‌లు తెస్తామనే విధంగా ఈ ప్రభుత్వం వారు మాట్లాడుతున్నారు. కేవలం ప్రభుత్వ ఇష్ట ప్రకారం కాకుండా, ఉండే ప్రజల ఇష్టప్రకారం కూడా వారు ఇళ్ళు కట్టుకునే అవకాశాన్ని కల్పించాలి. ఇప్పటికే కృష్ణపట్నం ఓడరేవులో బండలు దిగిపోయాయని, కొరియా నుంచి కొయ్యలు వస్తున్నాయనే పద్ధతి కాకుండా, మీరు కొన్ని డబ్బులు ఖర్చు పెట్టి వారికి గృహాలను అందిస్తున్నారు. ప్రజల అభీష్ట ప్రకారం వారికి నచ్చిన ప్రకారం కట్టుకునే విధంగా అవకాశం కల్పించాలని తమ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

ఇక హౌసింగ్ పాలసీకి సంబంధించి ముందుగానే మీకు వివరించాను. మండలాలను కూడా మొదటి, రెండు, మూడు ఫేజులుగా విభజించారని, వాటిల్లో కూడా మొదటి, రెండు, మూడు కేటగిరీలుగా విభజించారని తెలియపరచాను. కొంతమందికి ఇళ్ళ జాగా ఉంటే వారికి గృహాలను నిర్మించి ఇవ్వాలని, రెండవ కేటగిరీకి సంబంధించి ఇళ్ళ జాగా ఉన్నా అందుకు సంబంధించిన పత్రాలు లేకపోతే, వారికి ఆ సర్టిఫికేట్లు ఇవ్వవలసి ఉంటుందని, ఇక మూడవ కేటగిరికి సంబంధించి చూసినట్లయితే, స్థలము, ఇల్లు రెండూ ఉండడం లేదు. ఈ విధంగా ఇళ్ళ నిర్మాణాలకు సంబంధించిన స్థలాలకు సంబంధించి గత ప్రభుత్వం దాదాపు 12,000 ఎకరాలను సేకరించింది. ప్రస్తుతం ఈ ప్రభుత్వం ఎంతవరకు సేకరిస్తుందో, సేకరించింది ఎంతవరకు అమలుచేస్తుందో తెలియదు సార్.

01.30 PM

ఈ ఇన్ఫర్మేషన్ మీకు ఇస్తాను. గతంలో ఎన్ని లక్షల ఇళ్లుకట్టారు, ఏఏ పీరియడ్‌లో ఎంత కట్టారనేది మీరు ఒకసారి చూడవలసిందిగా పంపిస్తున్నాను. మా సోదరి శమంతకమణి గారికి కూడా కాపీ అందిస్తే నేను కూడా సంతోషపడతాను. అధ్యక్షా, పెన్షన్స్ గురించి ఒక మాట, పిఆర్ డిపార్టుమెంటు గురించి ఒక మాట చెబుతాను.

ప్రస్తుతం రాష్ట్రంలో 43 లక్షల మందికి పెన్షన్ వస్తోంది. చాలా సంతోషం. ఈ రాష్ట్ర ప్రజానీకంలో వితంతువులు, వికలాంగులు, వృద్ధులు రూ.1000 నుండి రూ.1500 వరకు పెన్షన్లుగా తీసుకుంటున్నారు. దీంట్లో అనుమానమే లేదు. మొత్తం రూ.5500 కోట్లు కావాలి. బడ్జెట్ ఎస్టిమేట్స్ వచ్చి రూ.2998 కోట్లు పెట్టారు. ఏమంటే మళ్లీ ఆర్.ఇ.లు (రివైజ్డ్ ఎస్టిమేట్స్) తీసుకుంటామంటారు. తీసుకోండి సార్. మాకు అభ్యంతరం లేదు. 2002-2003లో రాష్ట్ర బడ్జెట్ రూ.39,420 కోట్లు. ఆ రోజున పెన్షన్లుగా ఇచ్చింది ఎంత? రూ.40, రూ.50, రూ.60. 2003-2004కు సంబంధించి రాష్ట్ర బడ్జెట్ 23 జిల్లాలకు సంబంధించి రూ.43,500 కోట్లు. ఇది నా సొంత కవిత్వం అనుకోవద్దు. నేను బడ్జెట్‌పుస్తకాలు కూడా తెచ్చాను. అవి కూడా మీకు చూపిస్తాను. అదే 2004లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత రూ.51,140 కోట్లు 23 జిల్లాల ఆదాయంగా ఉంది. అధికారంలోకి వస్తూనే అందరికీ రూ.200 పెన్షన్ ఇచ్చే ఏర్పాటు చేశారు. రూ.40 ఇచ్చే వాళ్లకి రూ.200, రూ.50 ఇచ్చే వాళ్లకీ రూ.200, రూ.60 ఇచ్చే వాళ్లకి కూడా రూ.200 ఇచ్చేవారు. ఇక్కడ నాలుగైదు రెట్లు పెన్షన్లు పెరిగాయి. ఇప్పుడు కూడా నాలుగైదు రెట్లే పెరిగింది. అంతకంటే ఏం పెరగలేదు. ఆ రోజు నాలుగైదు రెట్లు పెరిగింది.

శ్రీ రెడ్డి సుబ్రహ్మణ్యంః రూ.200 నుండి రూ.1000కి పెరిగింది. అంటే 5 రెట్లు పెరిగింది సార్.

శ్రీమతి పి.శమంతకమణిః కేంద్రం రూ.400 ఇస్తే, వీళ్లు రూ.200 మాత్రమే ఇచ్చి పేదల నోళ్లు కొట్టారు.

శ్రీ బి.చంగల్ రాయుడుః రూ.40కి, రూ.500 ఇచ్చారు. అమ్మా నాకు లెక్కలు రావు. నేను చాలా పూర్ స్టూడెంట్‌ని. కాదూ, కూడదూ అనంటే..

మిస్టర్ డిప్యూటీ ఛైర్మన్: చంగల్ రాయుడు గారూ.. ఈ హౌస్‌లో అంకెల విషయంలో ఎవరికి వాళ్లు వారికి నచ్చిన అంకెలు చెబుతున్నారు. ఇందాక నేను టిటిడి గురించి మాట్లాడేటప్పుడు, రోజుకి లక్షా డెబ్బై వేల మంది దర్శనం చేసుకుంటున్నట్లు ఒక సభ్యుడు మాట్లాడారు.

శ్రీ బి. చంగల్ రాయుడు: 70 వేల నుండి లక్ష వరకు సార్.

MR.DEPUTY CHAIRMAN: That is maximum. లక్ష మంది భక్తులు దర్శనం చేసుకున్న చరిత్ర ఏ రోజూ లేదనే విషయాన్ని టిటిడి అధికారులే చెబుతున్నారు. అట్లాంటిది లక్షా డెబ్బై వేలు అనే పద్ధతుల్లో చెబుతున్నారు. మీరు కూడా వచ్చేటప్పుడు.. when you are making a debate on the budget, you should come up with proper figures… everybody knows it was Rs.75/-… రూ.75 నుండి రూ.200 చేసిన మాట వాస్తవం. అంకెలు అట్లా, ఇట్లా చేసుకుని చెప్పడం, మళ్లీ కాంట్రవర్సీస్ రావడం, టైం వేస్టు చేసుకోవడం సరికాదు.

శ్రీ బి.చంగల్ రాయుడు: సార్, నేను బడ్జెట్ బుక్ మీకు చూపిస్తున్నాను. నా లెక్కలు మీకిస్తున్నాను.

MR.DEPUTY CHAIRMAN: My only suggestion is not to waste time on unnecessary controversies.

శ్రీ బి.చంగల్ రాయుడు: ఓకె సార్. రూ.1000 నుండి రూ.1200కి పెన్షన్‌ని పెంచినందుకు నేనేమీ వాళ్లని తప్పుపట్టడం లేదు. చాలా మంచి పథకం అది. దీంట్లో కొన్ని ఉన్నాయి.

శ్రీ టి.డి.జనార్ధన్: అధ్యక్షా, పెద్దలు చంగల్‌రాయుడు గారు చాలా వివరంగా చెబుతున్నారు. కేంద్రం రూ.400 ఇస్తే, మేము రూ.200 మాత్రమే ఇచ్చామనే మాట ఎందుకు వదిలేస్తున్నారు? అది చెబితే సంతోషిస్తాము.

శ్రీ బి.చంగల్ రాయుడు: అధ్యక్షా, కేంద్రం ఇచ్చిన రూ.400కు ఒక వంద రూపాయలు కలిపి ఫిజికల్లీ హ్యాండీకాప్డ్ పర్సన్స్‌కు రూ.500 ఇచ్చాము. ఆ విషయాన్ని మీరు కూడా మర్చిపోవద్దు.

శ్రీ టి.డి.జనార్ధన్: ఫిజికల్లీ హ్యాండీకాప్డ్‌కు మాత్రమే కాదు. మేము అన్ని పెన్షన్లూ ఇచ్చాము.

శ్రీ బి. చంగల్ రాయుడు: ఇప్పుడు కూడా కేంద్రం మనకిచ్చేది 75 శాతమే.

MR.DEPUTY CHAIRMAN: No cross talk, please address the Chair…

శ్రీ బి.చంగల్ రాయుడు: అధ్యక్షా, కేంద్రం ఇచ్చే 75 శాతానికి మిగతా 25 శాతాన్ని రాష్ట్ర ప్రభుత్వం భరిస్తోంది. దాంట్లో అనుమానమేమీ లేదు. కేంద్రం ఇచ్చిన దాన్ని దానికి చూపిస్తున్నాము. కేంద్రం ఇచ్చిన వాటిలో ఏఏవై క్రింద పాతవాటికి ఇచ్చాము. అవన్నీ అడ్జస్ట్‌మెంట్స్. దానికి ఇబ్బందేమీ లేదు. నెలకు యావరేజిన డెత్ కేసులు 18 వేలు వస్తున్నాయి. అంటే సంవత్సరానికి ఎన్ని వస్తాయి, రెండేళ్లకు ఎన్ని కేసులు వస్తాయల? ఇప్పుడు పెన్షన్ల కోసం మీ-కోసం పోర్టల్‌లో దరఖాస్తు చేసుకునేవారు 2,50,000 మంది ఉన్నారు. మొన్న మనం బిపిఎల్ కార్డులిచ్చాము. ఈ బిపిఎల్ కార్డులను ఆధార్ కార్డుకోసం లింక్

చేసినందువల్ల, బిపిఎల్ కార్డుకు సివిల్ సప్లైస్ నుండి ఈ పోర్టల్‌లో కడుతున్నందువల్ల వాళ్లకు ఫీడ్ చేసేదానికి అవకాశం లేకుండా పోయింది. అందువల్ల మీ ద్వారా ఈ సభ దృష్టికి, ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తున్నాను. తప్పనిసరిగా తక్షణమే సివిల్ సప్లైస్ దానికి అనుసంధానం చేసి మొన్న మనం ఇచ్చిన బిపిఎల్ కార్డుదారులకు కూడా పెన్షన్లు వచ్చేలా మీ కోసం వెబ్ పోర్టల్‌లో అప్‌లోడ్ చేసుకునేందుకు అవకాశం కల్పించాల్సిందిగా కోరుతున్నాను. ఇది ప్రభుత్వానికి మంచి సలహా. దాన్ని కూడా మీరు తీసుకోలేకపోతే ఎట్లా?

ఇంతకుముందు ఒక కార్డు మీద ఒక విడో, ఒక ముసలామె, ఒక ఫిజికల్లీ హ్యాండీకాప్డ్ ఉంటే వాళ్లందరికీ పెన్షన్లు వస్తూ ఉండేవి. ఇప్పుడు మాత్రం ఒక కార్డుకు ఒక పెన్షన్ అని చెప్పి, మిగతా ఇద్దర్నీ తీసేశారు. ఇద్దరిలో కూడా అభయహస్తం వాళ్లు ఉన్నారు. అభయహస్తం వాళ్ల డబ్బులు కడితే వాళ్లకు పెన్షన్ ఇస్తున్నారే తప్ప, ఊరికే ఇవ్వడం లేదు. అలాంటప్పుడు డబ్బులు వెనక్కు ఇచ్చేయండి. నేను ఏది మాట్లాడినా అథెంటిక్. మీరు అక్కడ అడగండి. రూరల్ డెవలప్‌మెంట్ కమీషనర్‌ని నేను అడిగాను. త్వరలోనే వడ్డీతో సహా వెనక్కు ఇస్తామంటున్నారు.

(అధికార పక్ష సభ్యులు కొందరు అభ్యంతరం వ్యక్తం చేయసాగారు)

MR.DEPUTY CHAIRMAN: No cross talking, address the Chair….

శ్రీ బి.చంగల్ రాయుడుః నేను దానికి సంబంధించి క్వశ్చన్ కూడా వేసి ఉన్నాను. నాకు రిప్లై వస్తుంది. అప్పుడు మీరే వింటారు.

శ్రీమతి గుమ్మిడి సంధ్యారాణిః సార్, అభయహస్తం వారికి కూడా పెన్షన్ వస్తోంది.

మిస్టర్ డిప్యూటీ ఛైర్మన్ః మీ సమయం వచ్చినప్పుడు మీరు చెప్పండి. Let him talk, you reply when your time comes… Please take your seat.

శ్రీ బి.చంగల్‌రాయుడుః అమ్మా, లాస్ట్ ఇయర్ ఇట్లాగే చర్చ జరిగినప్పుడు...

MR.DEPUTY CHAIRMAN: Changal Rayudu garu, no cross-talk, you are addressing the Chair. Please don't address anybody in the House.

శ్రీ బి.చంగల్‌రాయుడుః అమ్మా, లాస్ట్ ఇయర్ ఇదే చర్చ జరిగినప్పుడు...బెల్టు షాపులు ప్రొవిజన్‌లో లేదన్నారు. కొందరు ఉండాలన్నారు. నేను క్వశ్చన్ వేసినప్పుడు మంత్రి గారి సమాధానంలో "there is no provision for belt shops" అని చెప్పారు. ప్రశ్న అడిగిన వాళ్లు కూడా ఉన్నారు. వాళ్లకి మంత్రి గారు రిప్లై ఇచ్చారు. నాక్కాదు, అడిగిన వాళ్లకి ఇవ్వమని చెప్పారు. ఇప్పుడు కూడా నా క్వశ్చన్‌కు రిప్లై వస్తుంది. వస్తుందనే అనుకుంటాను. క్వశ్చన్లన్నీ గ్యారంటీగా చర్చకు వస్తాయని నమ్మకం లేదు కదా? ఎవరికి తగులుతాయో, ఎవరికి పోతాయో, లాటరీలో వస్తుందో, రాదో నాకు తెలియదు. ఆ క్వశ్చన్ వచ్చిందంటే నాకు రిప్లై వస్తుంది. ఆ రిప్లై ద్వారా మనమంతా తెలుసుకుంటాము. దాంట్లో అనుమానమేమీ లేదు.

సార్, ఈ పెన్షన్లన్నా శాట్యురేషన్ కాన్సెప్ట్‌తో చేయండి. ఒక వింతంతువుకిచ్చి మరొక వితంతువుకి ఇవ్వకుండా, ఒక హ్యాండీకాప్డ్‌కిచ్చి, మరొక హ్యాండీకాప్డ్‌కివ్వకుండా, ఒక ఏజ్డ్ పర్సన్‌కిచ్చి, మరొక ఏజ్డ్ పర్సన్‌కి ఇవ్వకుండా పోతే గవర్నమెంట్ మీద తిరుగుబాటు వస్తుంది. కాబట్టి, శాట్యురేషన్ పద్ధతిలో తీసుకోండి. అందరికీ పెన్షన్లు ఇచ్చే ఏర్పాటు చేయండి. ఆ విషయంలో హైకోర్టు రెండు మొటిక్కాయలు వేసింది. పెన్షన్లు

ఇస్తే అందరికీ ఇవ్వండి, లేకపోతే చాలిచ్చేయండి అనంది. ఒకవైపు హైకోర్టు మొటిక్కాయలు వేసింది, మరోవైపు ప్రజల నుండి ఒత్తిడి కూడా వచ్చింది. అయినాసరే, మీరింకా ఇంప్లిమెంట్ చేయకపోతే ఎట్లా? మిమ్మల్ని ఒత్తిడి చేయమని అడుగుతున్నాను సార్. అంతకంటే ఏమీ లేదు. దీన్ని తప్పనిసరిగా అమలు చేయాలి. రాష్ట్రంలో ఉన్నటువంటి అర్హులైనవారందరికీ మీరు పెన్షన్లివ్వాలి. మీరు వెయ్యికి పెంచితే వెయ్యి, రెండు వేలంటే రెండు వేలు, రెండు వందలకు కుదిస్తే రెండు వందల చొప్పున అర్హులైన వారందరికీ పెన్షన్లు ఇవ్వాలి. కొందరికి మాత్రమే ఇచ్చి ఈ ప్రభుత్వం కొందరివాడిది అనిపించుకోకూడదు, అందరి వాడిది అనిపించుకోవాలి. ఈ ప్రభుత్వం అందరికీ సంబంధించినది. ఆంధ్రప్రదేశ్‌లో ఉండే ప్రజలందరికీ ఇది వర్తిస్తుంది.

మిస్టర్ డిప్యూటి ఛైర్మన్ః ప్లీజ్ కంక్లూడ్.

శ్రీ బి. చంగల్ రాయుడుః సార్, పిఆర్ అండ్ ఆర్‌డబ్ల్యుఎస్ అన్నవి గ్రామీణ ప్రాంతానికి సంబంధించిన విషయాలు. వీటి మీద కొంత లోతుగా చర్చలోకి వెళ్లవలసిన పరిస్థితి ఉంది. ఇప్పుడు గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఏదో డబ్బులిచ్చింది. 14 వ ఆర్థిక సంఘం నిధులిచ్చింది. ఆ 14 వ ఆర్థిక సంఘంలో గ్రామ పంచాయతీలు చుట్టూ.. మీరిచ్చిన దాంట్లో గవర్నమెంట్ డైరెక్షన్ ఇచ్చింది. 50 పర్సంట్ ఎన్‌ఆర్‌ఇజిఎస్, 20 శాతం ఎనర్జీ చార్జెస్, 15 per cent for maintenance of rural sanitation, 10 per cent for computerization. వాళ్లు పంచాయతీల్లో సర్పంచులుగా గెలిచి కూడా నిర్ణయాలు తీసుకునేందుకు వీల్లేదా? ఇక్కడేమో ఆదర్శవంతమైన గ్రామ సుపరిపాలన కావాలంటారు. గవర్నమెంట్ ఆఫ్ ఇండియా మాత్రం కండీషన్లు పెట్టి డబ్బులివ్వలేదు. మీరు మాత్రం కండీషన్లు పెట్టి డబ్బులు రిలీజ్ చేస్తున్నారు.

అధ్యక్షా, ఈసారి గొప్ప విశేషం ఏమంటే – రూ.4765 కోట్లు ఎంజిఎన్‌ఆర్‌ఇజిఎస్ క్రింద పెట్టారు. అందుకు చాలా సంతోషం. గతేడాది ఇదంతా తికమకగా ఉంది, ఈసారైనా బాగా పెంచారనుకుంటే ఈసారి గవర్నమెంట్ ఆఫ్ ఇండియా రూ.4400 కోట్లు గ్రాంట్‌గా ఇచ్చింది. ఆంధ్రప్రదేశ్ షేర్ రూ.365 కోట్లు అంటే 8.2 పర్సంట్, 91.8 పర్సంట్. ఇప్పటికైనా సరే దీన్ని సద్వినియోగం చేసుకునేందుకు కొన్ని ప్రయత్నాలు చేయాలి. గతంలో ఎంజిఎన్‌ఆర్‌ఇజిఎస్ ద్వారా మెటల్ రోడ్ వర్క్స్ తీసుకువచ్చాము. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ నిధులతో బీటీ రోడ్లు వేయించాము. Upgradation of roads.. రెండు సార్లు రూ.500 కోట్లకు జీఓలిచ్చిన విషయం మీక్కూడా తెలుసు.

అధ్యక్షా, ఫిబ్రవరి 10 వ తేదీ నాడు నేను అనంతపురం వెళ్లాను. అక్కడ ఎన్‌ఆర్‌ఇజిఎస్ వాళ్లు మాకు పనుల్లేవు, పనుల్లేవు అని చెబుతున్నారు. సిమెంట్ రోడ్లు కావాలంటే స్కిల్డ్ లేబర్ కావాలి. మెటల్ రోడ్లు కావాలంటే అన్‌స్కిల్డ్ లేబర్ కావాలి. స్కిల్డ్ లేబర్ మీద ఈ నిధులను ఖర్చుపెడుతున్నారు. చెరువుల్లో జెసిబిలను వాడుతున్నారు. దానివల్ల లేబర్‌కి పనిలేకుండా పోతోంది. ఏ పర్పస్‌తో అయితే మీరు ఎంజిఎన్‌ఆర్‌ఇజిఎస్ పెట్టారో, అది డిఫీట్ అయ్యిందనే విషయాన్ని మీ దృష్టికి తీసుకువస్తున్నాను. అలాగే, సిపిడబ్ల్యుఎస్ స్కీము. ఈ సిపిడబ్ల్యు స్కీముకు డబ్బులు రాలేదు. సిపిడబ్ల్యు స్కీములకు కేటాయించిన డబ్బులన్నీ అక్కడ పనిచేసే వాళ్ల జీతాలకు, మెయింటెనెన్స్‌కు సరిపోతోంది. గత సంవత్సరం కూడా సిపిడబ్ల్యు స్కీం డబ్బులు రాలేదు. మీక్కూడా తెలుసు. జిల్లాలో దాదాపు రూ.40 కోట్లు సిపిడబ్ల్యు స్కీముకు డబ్బులు రాలేదు. కోర్టు స్టే ఇచ్చింది. రాష్ట్రంలో ఉన్నటువంటి వాళ్లు ఇన్సూరెన్స్ తీసుకోలేదు. అక్కడేమో స్కీమ్స్ పని చేయలేదు.

మంచినీటి స్కీము ఉన్నా కూడా ఆ పథకాలు పనిచేయక మహిళలు బిందెలు పట్టుకొని నీరు లేని పరిస్థితులలో గ్రామీణ ప్రజానీకం ఇబ్బంది పడుతుంటే మనం చేయాల్సిన పనుల గురించి ఆలోచించి కొన్ని అయినా చేపట్టాల్సిన బాధ్యత మన మీద ఉంది.

పరిశ్రమల గురించి స్థూలంగా చెబుతాను. పరిశ్రమల విషయంలో చాలా పద్ధతి ప్రకారం ప్లాన్ చేసి ఈ రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళతామని బడ్జెట్ ప్రసంగంలో ఉంది. దానిని ప్రాధాన్యతాక్రమంలో పెట్టుకొని ప్రపంచ స్థాయిలోనూ చూడాలి. దేశ స్థాయిలోనూ మన రాష్ట్రం రెండో స్థానంలో ఉందని చెబుతున్నారు. మొదటి స్థానంలో గుజరాత్ ఉంది. ఆంధ్రప్రదేశ్‌లో ఆర్థిక వృద్ధి రేటు 13.2శాతం ఉంది. ఆర్థిక వృద్ధి రేటులో గుజరాత్ ముందున్నది. 5వ స్థానంలో ఉన్న మధ్యప్రదేశ్‌లో కూడా భారతీయ జనతా పార్టీ అధికారంలో ఉంది. అక్కడ ఆర్థిక వృద్ధి రేటు 18 శాతం ఉంది. 2.87లక్షల ఎకరాలు సాగులోకి తీసుకొనిరావడంతో 18శాతం ఆర్థిక వృద్ధి రేటు ఆ రాష్ట్రంలో ఉంది. ఆరవ స్థానంలో ఉన్న రాజస్థాన్‌లో 13.8 శాతం ఆర్థిక వృద్ధి రేటు ఉంది. ఇంతకు ముందు మా పార్టీ అధికారంలో ఉన్న చత్తీస్‌ఘడ్ 4వ స్థానంలో 12శాతం ఆర్థిక వృద్ధి రేటు ఉంది.

(చత్తీస్‌ఘడ్‌లో కూడా భారతీయ జనతా పార్టీ ఉందని భాజపా సభ్యులు శ్రీ సోము వీర్రాజు అన్నారు)
ఓకే. మీ పార్టీయే అధికారంలో ఉంది.

ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ చూస్తే మనకు ఇక్కడ ఆర్థిక వృద్ధి రేటు కనపడడంలేదు. కానీ ప్రపంచంలోనే రెండో స్థానంలో, ఇండియాలో మొదటి స్థానంలో ఉన్నట్లు చెబుతున్నారు.

శ్రీ ఎం.వి.ఎస్.మూర్తి(స్థానిక సంస్థలు – విశాఖపట్నం) : అధ్యక్షా, ఆర్థిక వృద్ధి రేటులో మన రాష్ట్ర స్థానం గురించి మన ప్రభుత్వం అసెస్ చేసి చెప్పింది కాదు. ప్రపంచ బ్యాంకు నిబంధనల ప్రకారం ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ అంటే బిజినెస్ చేయడానికి అనుకూలంగా ఏయే దేశాలు, రాష్ట్రాలున్నాయో వారు అసెస్ చేసి భారతదేశంలో గుజరాత్ ప్రథమ స్థానంలో, ఆంధ్రప్రదేశ్ రెండో స్థానంలో ఉందని వారు లెక్కలు వేసి చెప్పారు తప్ప ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కానీ, భారత ప్రభుత్వం గానీ ఈ రేటింగ్‌లు ఫిక్స్ చేయలేదు.

శ్రీ బి.చంగల్ రాయుడుః అధ్యక్షా, నూటికి నూరుపాళ్లు ఇండియా చేయలేదు.

శ్రీ ఎం.వి.ఎస్.మూర్తిః అధ్యక్షా, భారత ప్రభుత్వం చేయలేదు. బయట ఏజెన్సీ చేసింది.

శ్రీ బి.చంగల్ రాయుడుః అధ్యక్షా, మనం చేయించినది కాదు. ముందుగా ఆర్థిక వృద్ధి రేటు గురించి చెబుతాను. అది తప్ప వేరేది చెప్పను. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, భారత ప్రభుత్వం మానిప్యులేట్ చేసిందని అనుకుంటే మీరు పొరపాటున..................

MR.DEPUTY CHAIRMAN: Please conclude.

శ్రీ బి.చంగల్ రాయుడుః అధ్యక్షా, మధ్యలో ఇలాంటివి వస్తే సబ్జెక్ట్ డీవియేట్ అవుతుంది.

మిస్టర్ డెప్యూటీ చైర్మన్ః మీరు అందరికీ నీరు తాగిస్తారు అనుకుంటే మీరే నీరు తాగుతున్నారు.

శ్రీ బి.చంగల్ రాయుడుః అధ్యక్షా, అందరూ కలిసి అభిమన్యుడి మీద పడ్డట్లు ఇక్కడ కూడా అందరూ కలిసి నామీద పడుతున్నారు. నేను ప్రపంచ బ్యాంకు నిబంధనల గురించి మాట్లాడడంలేదు. తమిళనాడులో ప్రపంచ బ్యాంకు నిబంధనలు పెట్టాల్సిన పనిలేదు. తమిళనాడులో పిల్లవాడికి పెళ్లి కావాలంటే వారింట్లో ఆస్తిపాస్తులు చూడరు. లుంగీ కట్టుకుంటాడా, సిజర్ కటింగ్ కొట్టించుకుంటాడా, బీడీ తాగుతారా అని చూసి వాడికి పిల్లను ఇవ్వవచ్చునంటారు. ప్రపంచబ్యాంకు గైడ్‌లైన్స్ అలా ఉంటే...............

మిస్టర్ డెప్యూటీ చైర్మన్ః మీరు ఈ విధంగా డైవర్ట్ అయి అనవసర విషయాలు మాట్లాడుతుంటే how can I give you time. మీరు సబ్జెక్ట్ మీద మాట్లాడండి. అపుడు మరో 5 నిమిషాలు ఇవ్వగలం కానీ పూర్తిగా సంబంధం లేని విషయాలలోకి వెళ్లి ఇంకా సమయం కావాలంటే how can I give you time. This is not proper. చివరగా 5 నిమిషాలు మాత్రమే ఇవ్వగలను.

శ్రీ బి.చంగల్ రాయుడుః అధ్యక్షా, మీరు ఇక్కడ కూర్చున్నపుడు ఎంత సమయం తీసుకున్నారో అంత సమయం ఇవ్వండి. ఇక గనులు, భూగర్భ శాఖ విషయానికొస్తే ఇసుక గురించి చెప్పాలి. ఇసుక, ఎర్రచందనం నాన్ ట్యాక్స్ రెవెన్యూ కిందకు వస్తాయి. మైనింగ్ ఆపరేషన్స్‌లో ఆర్థిక వృద్ధి రేటు ఎంతవరకు వచ్చాయో చూస్తే తెలుస్తుంది. మైన్స్‌లో ప్రభుత్వానికి ఎంత ఆదాయం రావాలో అంత రావడంలేదు. మన దేశానికి పొరుగున ఉన్న బంగ్లాదేశ్, పాకిస్థాన్ మన దేశంలోని బెరైటీస్‌ను తిన్నాయి. చైనాకు వెళ్లాల్సిన ముడి ఇనుప ఖనిజం ప్రస్తుతం నిలిచిపోయింది. వాటిని పూర్తిగా అధ్యయనం చేయాలి. ఇసుక విషయంలో ఇంకా చేయలేదని అన్నారు. ముందుగా రాష్ట్రంలో ఇప్పటివరకు అమలులో ఉన్న ఇసుక విధానాన్ని రద్దుచేసినందుకు మా పార్టీ తరపున, మా తరపున రాష్ట్ర ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను. ఇటీవల వరకు అమలులో ఉన్న విధానాన్ని వ్యతిరేకించినవారిలో మేం మొదటివారం. ఇపుడు నాన్ ట్యాక్స్ రెవెన్యూ కింద రెవెన్యూ పడిపోయింది. సిమెంట్, స్టీల్ కొనలేరు. బేల్దారి మేస్త్రీలకు, కూలీలకు, వడ్రంగులకు పని లేదు. ఆ విధంగా ఎంతో మందికి పనిలేకుండా పోయింది. సిమెంట్ మీద బస్తాకు రూ.32 పన్ను వస్తుంది. ఇసుకలో మునిగిపోయినా అక్కడ రావాల్సిన ఆదాయం కూడా రాలేదు. ఇసుకను ఉచితంగా అవసరమైన తీసుకుపోవచ్చునని ప్రభుత్వం మంచి మాట చెప్పింది. గృహనిర్మాణం మీద లక్ష రూపాయలు ఖర్చు పెడితే నలుగురికి ఉద్యోగాలు కల్పించినట్లు. గృహనిర్మాణం మీద ఒక రూపాయి ఖర్చు పెడితే అది స్థూల ఆదాయంలో రూ.1.52 అవుతుంది. ప్రభుత్వంలో ఆ మార్పు వచ్చింది కాబట్టి చాలా సంతోషం. పేదవారు అందరూ ఇళ్లు కట్టుకోవడానికి ముందుకు రావాలి. ఇతర రాష్ట్రాలకు మన రాష్ట్రంలోని ఇసుక వెళ్లకుండా కఠిన నిర్ణయం తీసుకోవాలి. ఇతర రాష్ట్రాలకు ఇసుక తరలిపోతే భావితరాలకు మన రాష్ట్రంలో ఇసుక దొరకదు. అమెరికా తన దేశంలో సహజవనరులు పుష్కలంగా ఉన్నా ఇతరదేశాల నుంచి పెట్రోలు, టేకు దిగుమతి చేసుకుంటున్నది. కాబట్టి ఇనుప ఖనిజం, బెరైటీస్, ఇసుకను మన దేశంలో, మన రాష్ట్రంలో ఉపయోగపడే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

మన రాష్ట్రంలో సున్నపురాయి టన్ను రూ.60లకు దొరుకుతుంది కానీ టన్ను సిమెంట్ రూ.6వేలు. ముడి ఇనుప ఖనిజం టన్ను రూ.800 దొరకుతుంది కానీ టన్ను ఇనుము రూ.40వేలు. అక్కడకు

ముడిఖనిజం పంపిస్తున్నది మనమే, మరలా ఆ ఖనిజంతో తయారైన ఉక్కును ఎక్కువ రేటుకు కొనేది కూడా మనమే. కాబట్టి తక్షణమే కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర విభజన సమయంలో చెప్పినట్లు కడపలో ఉక్కు కర్మాగారాన్ని తొందరగా స్థాపిస్తే మన రాష్ట్రానికి మంచిది. ఉక్కు కర్మాగార స్థాపన ద్వారా 20వేల మందికి ప్రత్యక్షంగా, 40వేల మందికి పరోక్షంగా ఉద్యోగాలు దొరకుతాయి. మన రాష్ట్రంలో మొదట్లో బెరైటీస్ ఖనిజం ప్రైవేట్ పార్టీలో ఉంది. తరవాత దానిని ప్రభుత్వం తీసుకొని జాతీయం చేసి నడుపుతున్నది. మన రాష్ట్రంలో ఉన్న బెరైటీస్ అంతా వెలికితీసి ఇతర దేశాలకు వెళ్లకుండా ప్రభుత్వ రంగ సంస్థలైన ఓఎన్‌జిసి, ఆయిల్ ఇండియాతోబాటు చమురు సంస్థలకు వర్తించే విధంగా చట్టం తీసుకురావాలి. మన రాష్ట్రంలోని ఖనిజం ఇతర దేశాలకు వెళితే 20 సంవత్సరాల తర్వాత మనమే విదేశాల నుంచి కొనుగోలు చేయాల్సి వస్తుంది.

ప్రాథమిక విద్య, ఉన్నత విద్యకు చాలా తక్కువ కేటాయింపులు చేస్తున్నారు. వాటి గురించి ఆయా రంగాలలో నిపుణులు మాట్లాడితే బాగుంటుంది.

1.50pm

ఈ రోజే కామన్‌వెల్త్ సభ జరిగింది.

మిస్టర్ డెప్యూటీ ఛైర్మన్ : అక్కడ ఛైర్మన్ గారు ఏం చెప్పారో మీరు విన్నారు కదా! ఛైర్మన్ గారు విదేశాలలో అనేక చట్ట సభలకు వెళ్లామని చెప్పారు. అక్కడ ప్రతి ఒక్కరు కూడా 5 ని.ల సమయం ఇస్తే, 10 సెకన్ల ముందే వారియొక్క ప్రసంగాన్ని ముగించేవారని అన్నారు. ఇక్కడ మనం కూడా దానిని పాటించాలి. సమయం మీకే కాదు కదా, అందరికీ సమయం కావాలి. If you cannot plan your speech in a specified time, how can we run the House? ప్రతి ఒక్క సభ్యుడు గంటలకు గంటలు మాట్లాడడానికి ఒప్పుకుంటే, నాకేమీ అభ్యంతరం లేదు. చంగల్‌రాయుడు గారూ, కంక్లూజన్ ఏమైనా చెప్పదల్చుకుంటే చెప్పండి.

శ్రీ బి. చంగల్ రాయుడు : కేంద్ర ప్రభుత్వం నుండి ఇప్పటివరకూ మనం తెచ్చుకోవలసినవి చాలా ఉన్నాయి. ఇప్పటివరకూ 7 యూనివర్శిటీలు వచ్చాయి. 5 ప్రారంభించాము, మరో 2 రావాలని అన్నారు. 13వ షెడ్యూల్‌లో మొత్తం 12 యూనివర్శిటీలు ఉన్నాయి. 12 యూనివర్శిటీలలో మనం 7 మాత్రమే తెచ్చుకున్నాము. ఓఎన్‌జిసి త్వరలో వస్తుంది, గిరిజన యూనివర్శిటీ త్వరలో వస్తుందని ఏదో చెబుతున్నారు. అక్కడ గల్లా జయదేవ్ గారు మాట్లాడారు. కె.వి.పి. రామచంద్రరావు గారు ప్రైవేటు బిల్లు మూవ్ చేశారు.

(ట్రెజరీ బెంచెస్ వైపు నుండి అంతరాయం)

13వ షెడ్యూల్‌లో ఉన్నవన్నీ మన రాష్ట్రానికి సాధించే విధంగా కృషి చేయాలని నేను కోరుతున్నాను. ఒక పక్క .......

MR. DEPUTY CHIARMAN: No, no. It is over. Next V.V. Choudhary garu.

శ్రీ బి. చంగల్ రాయుడు : అగ్రికల్చర్ బడ్జెట్ మీద ఇంకా నేను మాట్లాడనే లేదు. సమయం ఇవ్వండి సార్.

MR. DEPUTY CHIARMAN: I have given you ample time… 5 సార్లు ఎక్స్‌టెన్షన్ ఇచ్చాను.

శ్రీ బి. చంగల్ రాయుడు : అగ్రికల్చర్ జోలికే పోలేదు నేను.

మిస్టర్ డెప్యూటీ ఛైర్మన్ : అయితే, నన్నేం చేయమంటారు? You are talking all the irrelevant subjects. ఏది ప్రయారిటీనో అదే మాట్లాడాల్సింది. Who prevented you from going into agriculture.

శ్రీ బి. చంగల్ రాయుడు : వాళ్లకు అంత సమయం ఇచ్చారు. మాకు అర్థ గంటైనా ఇవ్వకపోతే ఎలా? ప్రధాన ప్రతిపక్షాన్ని ఈ విధంగా చేయడం మంచిది కాదు సార్.

MR. DEPUTY CHAIRMAN: No, no. I am not allowing it. చౌదరిగారూ, మాట్లాడండి. Your party has two hours of time. How you split up the time within your party, it is left to you. But, I will go by the time.

SRI V.V.V. CHOWDARY(Assembly Constituency): Sir, you have given me time at the fag end. Since it is nearing 2 O' clock and as I am a diabetic patient, I will talk tomorrow.

MR. DEPUTY CHAIRMAN: Then, we will do one thing.. చంగల్ రాయుడు గారికి మరో 5 ని. లు ఇచ్చి 2.00 గంటలకు సభను వాయిదా వేద్దాము.

శ్రీ అంగర రామ మోహన్ : అధ్యక్షా, అబద్ధాలన్నీ నిజాలుగా మాట్లాడాలంటే అంకెల రూపంలో చెప్పాలని ఈ మధ్య ఎక్కడో చదివాను. ఆ విధంగా చంగల్‌రాయుడు గారు మాట్లాడుతున్నారు.

శ్రీ బి. చంగల్‌రాయుడు : (అధికార పార్టీని ఉద్దేశించి) మీరే చెప్పారు సార్. (బడ్జెట్ పుస్తకాలను చూపిస్తూ) ఈ పుస్తకాలన్నీ మీరే ఇచ్చారు మేం కాదు. కావాలంటే ఎవరినైనా ట్యూషన్ మాస్టారుని పెట్టించుకుని వినండి.

సార్, ఈ రాష్ట్రంలో కె.జి. బియ్యం రూపాయికి ఇస్తున్నారు. కె.జి గోధుమలు రెండు రూపాయలకు ఇస్తున్నాము. ఫాడర్ మాత్రం కె.జి. రూ. 3 లకు ఇస్తున్నాము. దాణా రూ.4లు సైలేజ్ కిలో రూ.2లు, టిఎంఆర్ గడ్డి బ్లాకులు కిలో రూ.3.50లు. ఈ సారి అగ్రికల్చర్‌లో చాలా కోత విధించారు. బడ్జెట్ ప్లాన్, నాన్ ప్లాన్‌లో కూడా చాలా కోత విధించారు. రూ.3,500కోట్లు రైతు ఋణమాఫీకి ఇచ్చారు. ఇంకా రూ.18,000 కోట్లు బాకీ ఉన్నారు. ఈ మాదిరిగా ఇచ్చుకుంటూ పోతే వడ్డీకి కూడా సరిపోదు. కాబట్టి, దీనిని దృష్టిలో పెట్టుకుని ఈ మొత్తాన్ని పెంచవలసిన బాధ్యత ప్రభుత్వానికి ఉన్నదని మనవిచేస్తున్నాను. గతంలో ఇచ్చినటువంటి రూ.7,500 కోట్లైనా ఈసారి ఇచ్చేవిధంగా చూడాలి.

ఆసుపత్రుల గురించి ఒక్కమాట చెబుతాను. వాటికోసం ఈసారి రూ. 6,103 కోట్లు ఇచ్చారు. ఇందులో ఎయిమ్స్‌కు నేరుగా కేంద్రప్రభుత్వం ఇస్తుంది. మనకు వస్తున్నటువంటి గ్రాంట్స్‌ను ఇందులో చూపిస్తున్నారు. గతంలో 13వ ఆర్థిక సంఘంలో 43 హాస్పిటల్స్, డాక్టర్లను ఇచ్చారు. బిల్డింగ్స్ కట్టారు గానీ,

డాక్టర్లు లేరు సార్. 19 మంది స్టాఫ్‌ని ఇస్తే, ఇంతవరకూ ఒక్కరిని కూడా రిక్రూట్ చేసుకోలేదు. హాస్పిటల్స్‌కు మంచి బిల్డింగ్స్ ఉన్నాయి గానీ, డాక్టర్లు లేరు. వీటన్నింటిపై వివరంగా పోవాలంటే మీరు సమయం ఇచ్చేట్లుగా కనబడడంలేదు. హాస్పిటల్స్ విషయంలో గ్రౌండ్ లెవల్లో పూర్తిగా దెబ్బతినిపోయింది. 80 శాతం కేంద్రప్రభుత్వం కార్యక్రమాలే ఇక్కడ అమలు చేస్తున్నారు. వాటికి ఇచ్చిన డబ్బులు పూర్తిగా అయిపోయాయి. కానీ, డాక్టర్ల అపాయింట్‌మెంట్స్ మాత్రం కాలేదు. 13 ఫైనాన్స్ కమీషన్ ప్రకారం స్పెసిఫిక్‌గా 43 హాస్పిటల్స్ కట్టేశారు. డాక్టర్లకు, 19 మంది స్టాఫ్ కొరకు డబ్బులు ఇచ్చేశారు. కానీ, ఇంతవరకూ ఒక్క డాక్టరును వేయలేదు, ఒక్క స్టాఫ్ నర్సును వేయలేదు. హాస్పిటల్స్ అట్లే పడి ఉన్నాయి.

రాజధాని నిర్మాణానికి రూ.1500కోట్లు అని చెప్పారు. రూ.3,500కోట్లు పోలవరానికి అన్నారు. రెండూ కేంద్రప్రభుత్వం కట్టేవే. ఈ రెండూ కలిపి రూ.5000 కోట్లు. పొరపాటున అక్కడ నుండి రాకపోతే రూ.10,000 కోట్లు అవుతుంది. మన ఎలక్షన్ స్ట్రాటజీలో చెప్పినట్లు మనకు 4 ఓట్లు రాకపోతే, అవతల వాడివి 4 ఓట్లు మనకు వచ్చి చేరితే 8 ఓట్లు అవుతాయి. ఇక్కడ మనం మొత్తం రూ.26,000 కోట్లు కేంద్రం మీద ఆధారపడి ఉన్నాము. ఇప్పుడు ఉన్నది రూ.5,000కోట్లు. ఈ రాష్ట్ర బడ్జెట్‌లో ఎక్కువ శాతం అర్బన్‌కు కేటాయించారు. 29.2 శాతం అర్బన్ పాపులేషన్ ఉండగా, మిగిలినది అంతా రూరల్ పాప్యులేషన్. డబ్బంతా తీసుకువెళ్లి అర్బన్‌కు కేటాయించారేమని ఎక్సర్‌సైజ్ చేస్తే అప్పుడు బయటపడింది. అదేమిటంటే, అమరావతి చుట్టూరా ఈ డబ్బు తిరుగుతోంది.

చివరగా ఒకమాట చెప్పి నేను సెలవు తీసుకుంటాను. ఈ రాష్ట్రంలో 13 జిల్లాలు, 659 మండలాలు, 10, 198 ఎమ్‌పిటిసిలు, 12,918 సర్పంచ్‌లు, 1,31,074 వార్డులు, ఆ వచ్చే 7 మండలాలను కలుపుకుని ఇవి ఉన్నాయి సార్. మున్సిపాలిటీలు 110 నుండి 115 వరకూ ఉన్నాయి. 3,353 రాజకీయ పదవులు. మొత్తం కలిసి 1,58,165 పదవులు. అధ్యక్షా, తమరికి కూడా తెలుసు ఈ రెండేళ్లలో ఎమ్ఎల్‌సిల గ్రాంట్స్ ఒక్క రూపాయి కూడా రాలేదు. స్పెషల్ డెవలప్‌మెంట్ ఫండ్ రాలేదు. ఇంకా పెండింగ్‌లో ఉన్నది. అదేమని అడిగితే, ఈ పొద్దు వస్తుంది, ఆ పొద్దు వస్తుంది అంటున్నారు. మనకు ఇచ్చిన గ్రాంట్‌ను మనకు ఇవ్వలేదు. ఖర్చు పెట్టుకోవడానికి రూ.5 లక్షలు లేదా రూ.2 లక్షలు ఇచ్చి ఉంటాము. వాళ్లేమో పనులు చేసుకుని డబ్బు వస్తుందని ఎదురు చూస్తున్నారు. రూ.400 కోట్లు అక్కడనే పెండింగ్‌లో ఉంది. గతంలో ఎమ్ఎల్‌సిలుగా చేసిన వారందరికీ తెలుసు సార్, వాళ్ల డబ్బులు కూడా రాలేదు. ఎమ్ఎల్ఏలు, ఎమ్ఎల్‌సిలకు డబ్బులు ఇవ్వలేదు. ఎమ్‌పిలకు ఇచ్చిన డబ్బులు వాళ్లు ఖర్చు పెట్టుకున్నారు. లేదంటే, వాళ్లకు ఆదేశాలున్నాయి. ఈ రకంగా గెలిచినటువంటి వారిని పక్కకు పెట్టి జన్మభూమి కమిటీలు over ruling చేస్తున్నాయి. వీళ్లందరినీ over rule చేస్తూ, జన్మభూమి కమిటీలు రాజ్యాధికారం చేస్తున్నాయి. ఇవన్నీ నూటికి నూరు పాళ్లు నగ్న సత్యాలు.

శ్రీ వాకాటి నారాయణ రెడ్డి : (మైక్ లేదు ) సర్పంచ్‌లే ఛైర్మన్‌లుగా ఉన్నారు.

(ట్రెజరీ బెంచెస్ నుండి అంతరాయం)

ఇది చట్ట విరుద్ధం. ప్రజలు ఎన్నుకున్న వాళ్లను మూలకు నెట్టేసి, ప్రజల ద్వారా ఎన్నుకోబడిన వాళ్లను పక్కన పెట్టేసి .....

శ్రీ వాకాటి నారాయణ రెడ్డి : (మైక్ లేదు) ఇందిరమ్మ కమిటీలు ........

శ్రీ బి. చంగల్ రాయుడు: ఇందిరమ్మ కమిటీలు ఏం చేశాయో మీకు తెలుసు. దాని గురించి సెపరేట్ డిస్కషన్ పెట్టండి.

(అంతరాయం)

2.00 PM

శ్రీ వాకాటి నారాయణరెడ్డి: అధ్యక్షా, ఆరోజు ఇందిరమ్మ కమిటీలను వేసినపుడు నేను కూడా ఆ పార్టీలో ఉన్నాను. ఆనాడు మాత్రం తప్పులేదు. ఆదర్శ రైతుల కమిటీలను కూడా వేయడం జరిగింది. దానికి కూడా తప్పులేదు. ఇంకా కొద్దిగా రెండు పర్యాయాలు ముందుకు వెళితే స్వర్గీయ జనార్ధన్‌రెడ్డి గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కోఆపరేటివ్ వ్యవస్థలో ఇద్దరు మహిళలకు అవకాశమిచ్చి డైరక్టర్లుగా నియమించడం జరిగింది. వారిని నామినేట్ చేయడమే కాక వారికి ఓటుహక్కును కూడా కల్పించిన సందర్భాలున్నాయి. అంటే, ఆ ప్రభుత్వాలు చేస్తే తప్పులేదు, ఈరోజు చంద్రబాబునాయుడు గారు చేస్తే తప్పా అధ్యక్షా? ఏదో ఒక రకంగా ఈ ప్రభుత్వం మీద బురద జల్లే కార్యక్రమం వారు చేస్తున్నారు.

శ్రీ బి.చంగల్‌రాయుడు: అధ్యక్షా, నారాయణరెడ్డి గారు తమరిద్వారా మాకు మంచి సలహానిచ్చారు. ఆయన అదృష్టవంతుడు, ఎప్పుడూ రూలింగ్ పార్టీలోనే ఉంటున్నారు. కాబట్టి ఈ కష్టాలు వారికి తెలియవు. దయవుంచి ఇక్కడ కోర్టు మీకు డైరక్షన్‌ను ఇచ్చింది. ప్రజాస్వామ్య పద్ధతిలో గెలిచిన వారిని పక్కన పెట్టారు. కనీసం గ్రామపంచాయితీ పరిధిలో గ్రామపంచాయితీలను పనులను చేసుకోనివ్వండి. మండలాల్లో కావలసి ఉంటే interfere అవ్వమనండి. స్వర్గీయ జనార్ధన్‌రెడ్డిగారు ఉన్నప్పుడు నామినేషన్ల పద్ధతి, మండల వ్యవస్థలోనే మైనారిటీలు co-opted మెంబర్లకు నామినేషన్ పద్ధతి.....

శ్రీ వాకాటి నారాయణరెడ్డి (లేచి నిలబడి): అధ్యక్షా, అధ్యక్షా......

మిస్టర్ డెప్యూటి ఛైర్మన్: నారాయణరెడ్డి గారూ, కూర్చోండి. చంగల్‌రాయుడు గారూ, మీరు కంక్లూడ్ చేయండి.

శ్రీ బి.చంగల్‌రాయుడు: అధ్యక్షా, ఇక్కడున్నటువంటి పరిస్థితులపై మీరు ప్రభుత్వానికి మా ఆవేదనను వినిపించి తక్షణమే జన్మభూమి కమిటీలను రద్దు చేయాలని నేను తమరిద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

MR. DEPUTY CHAIRMAN: Now, the House is adjourned to meet again on Tuesday, the 15th March, 2016 at 10.00 a.m.

(Then, the House, adjourned at 2.04 p.m.)

* * *